
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 04, అక్టోబర్ 2023 16 పేజీలు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వందల కోట్ల సంక్షేమ పథకాల చెక్కులు అందిస్తున్నందుకు సంతోషంగా ఉంది
- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

9వ పేజీలో...





# గూడెంలో జోరుగా.. కబ్జాలు

మొన్న రైతుబజార్... నిన్న రైతువేదిక... నేడు గౌతమ్‌నగర్

రాత్రికి రాత్రే కట్టడాలు, పట్టాకు దరఖాస్తులు

అధికారంలో ఉన్నాం కదా అడ్డంగా దున్నేద్దాం

అంటున్న ప్రజాప్రతినిధులు

నిద్రావస్థలో మున్సిపాలిటీ, రెవెన్యూశాఖ

కబ్జాకు గురైన భూములకు రక్షణ కల్పించడంలో రెవెన్యూశాఖ వైఫల్యం

సింగరేణి నుంచి రెవెన్యూశాఖకు అప్పగించిన భూమి కబ్జాకు గురి

గూడెం మున్సిపాలిటీలో దామోదరుడి భాగోతం

కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త:

"కబ్జా... కబ్జా... కబ్జా... ప్రస్తుతం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ జోరుగా వినిపిస్తున్న పేరు అదే... ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు రాత్రికి రాత్రే పాగా వేసేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా ఆ జాగా చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. తెల్లవారే సరికి కథ మొత్తం పూర్తి అవుతోంది. తీరా అందరూ తేరుచుకొని చూసే సరికి ఆ భూమికి పట్టా కోసం దరఖాస్తు కూడా

2లో...






# రామా.. ఏమీ ఖర్మ!

రామభక్తులకు పుణ్యస్నానం కరువు

ప్రమాద సంఘటనను బూచిగా చూపి స్నాన ఘట్టాలను మూసేస్తారా ?

భద్రత పేరుతో భక్తుల మనోభావాలతో చెలగాటం?

వారం రోజులుగా పుణ్యస్నానమెరుగని భక్తులు

మహాలయ పిత్స పక్షాల వేళ మహా తిప్పలు

నిరాశతో వెనుతిరుగుతున్న అస్థికల నిమజ్జన కర్తలు

తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి స్థాన ఘట్టాలు తెరవాలంటున్న భక్తులు

ఉపాధి కోల్పోయిన బ్రాహ్మణ, చిరువ్యాపారులు

స్నానఘట్టాలు మా పరిధిలోకి రావు : దేవస్థానం ఈవో



భద్రాచలం, ప్రభాతవార్త :

దక్షిణ అయోధ్యగా పేరుగాంచి తెలంగాణకే తలమానికంగా ఉన్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి దేశ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు విచ్చేస్తుంటారు. ముఖ్యంగా భద్రాచలానికి ఆనుకుని ఉన్న తెలంగాణతో పాటు ఆంధ్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిస్సా రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు శ్రీసీతారామచంద్రస్వామి



8వ పేజీలో...



ప్రజా పాలనలో దళారీకి తావులేదు

రూ.400 కోట్లతో అశ్వారావుపేట అభివృద్ధి

చంద్రబాబుకి చెప్పాకే పార్టీ మారాను

నా విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు

ప్రభాతవార్తతో ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు

2లో..

# నేరుగా సీఎంతోనే.. సంబంధాలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త :

ఆధునిక రాజ్య పాలనలో ప్రజలకు-ప్రజా ప్రతినిధులకు మధ్యన దళారీ వ్యవస్థకు స్థానం ఉండరాదని అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా.నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. మంగళవారం రాత్రి తన నివాసంలో ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ., ఇదే సిద్ధాంతాన్ని తాను కూడా మనసావాచాకర్మణా అనుసరిస్తూ తదనుగుణమైన ఫలితాలను సాధిస్తున్నట్లు చెప్పారు. ప్రజాహిత కార్య సాధనలో మధ్యవర్తుల ప్రమేయం మితిమీరిన కారణంగా ఇంతకు మునుపు ఎన్నో అనర్థాలను చూశామని, సగటు పౌరుడి అవసరా లేమిటో కూడా తెలిసేవి కాదని, మంత్రులు, ఎంఎల్ఏ లకు ప్రజలకు మధ్యన బ్రోకర్ల ప్రమేయం పెచ్చుమీరి అవినీతి రాజ్యమేలిం దన్నారు. ఇలాంటి దుష్ట సాంప్రదాయానికి తాను వ్యతిరేకమన్నారాయన.



# గెలుపు గుర్రాలకు బీఎస్పీ టిక్కెట్లు

8లో...

కొత్తగూడెం బరిలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

# డిష్యుం.. డిష్యుం..



2వ పేజీలో...

ఖమ్మం క్రైమ్ అక్టోబర్ 03, ప్రభాతవార్త

డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని తహశీల్దార్ కార్యాలయం నుంచి సమాచారం అందుకున్న లబ్దిదారులు వైయస్‌ఆర్‌నగర్ కాలనీకి చేరుకున్నారు. జాబితాలో తమ పేర్లు ఉన్నాయని ఎంతో ఆశపడి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పడిగాపులుగాసిన లబ్దిదారులు తమకు కేటాయించిన ఇండ్ల పట్టాల పంపిణీలో అవకతవకలు జరిగాయని

పోలీసుల సాక్షిగా బాహా బాహీ

డబుల్‌బెడ్‌రూమ్ ఇస్తామని కొందరు..

జాబితాలో పేర్లు లేవని మరికొందరు..

వైయస్ఆర్ నగర్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు

రాళ్ళురువ్వడంతో గాయపడ్డ కానిస్టేబుల్

భారీగా మోహరించిన పోలీసులు

# గూడెంలో జోరుగా కబ్జాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసేస్తున్నారు... ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతంలో అయితే ఏదో అనుకోవచ్చు కానీ ఏకంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలోనే జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. కలెక్టరేట్‌కు అతి చేరువలో, జిల్లా అధికారులు ఉండే ప్రాంతంలోనే ప్రభుత్వ భూములకు రక్షణ లేకపోయిందని ప్రజలు చెప్తున్నారు. గూడెంలో కబ్జాల పూర్వం జోరుగా సాగుతున్నా అధికారులు మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు చేస్తున్నారు. మొన్న రైతుబజార్... నిన్న రైతువేదిక... నేడు గౌతమ్‌నగర్ ఇలా రోజుకో చోట రాత్రికి రాత్రే ఖాళీ జాగాలు కబ్జాలకు గురవుతుంటే అధికారులు మాత్రం ఆ స్థలాలకు పట్టాలు ఏ విధంగా చేయాలనే పనిలో పడ్డట్టున్నారేమో... అందుకే కబ్జాలను ఆపకుండా అక్రమార్కులు, ప్రజా ప్రతినిధుల వద్ద ముడుపులు తీసుకొని గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారని ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. రెవెన్యూశాఖకు ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో అన్ని తెలుసు, వారి రికార్డుల్లో అన్ని ఉంటాయి కానీ తమకెందుకులే అని పట్టించుకోవడం లేదో, లేదా బడా నాయకుల ఒత్తిళ్లకు భయపడి చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారో ఏమో తెలియదు కానీ ప్రభుత్వ భూములుమాత్రం కబ్జాలకు గురవుతున్నాయి. ఉన్నతాధికారులకు తెలిసినా కానీ వారు కూడా ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు అవగతమవుతోంది. సింగరేణి, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ స్థలాలు ఇలా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడ పాగా వేసేసి రాత్రికి రాత్రి పెన్సింగ్ వేసి కబ్జా చేసుకొని కోట్లకు విక్రయిస్తున్నారు.

**రాత్రికి రాత్రే కట్టడాలు, పట్టాకు దరఖాస్తులు....**

రాత్రికి రాత్రే కబ్జా చేసిన స్థలం చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు తెల్లవారకముందే పక్కింటివారు చూసి.. అరెరె... ఏంటి నిన్ననే కదా మన పక్కన స్థలం చెత్తా చెదారంతో ఉండేది... ఇప్పుడేంటి మొత్తం పెన్సింగ్ వేశారు... ఇదంతా ఎప్పుడు జరిగిదంటూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. వారు షాక్‌లో నుంచి తేరుకునే సరికి ఆ భూమికి పట్టాలు కూడా తీసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఇదంతా ఉన్నతాధికారుల అండదండలతోనే జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ఏకంగా రంగంలోకి దిగి అసలు తమకు అడ్డు చెప్పే వారు ఎవరు ఉండరని భావించి ఉన్న స్థలానికే వారు మరలా పట్టాల కోసం ధరఖాస్తులు చేసుకోవడం విడ్డూరంగా ఉందని పలువురు చెప్తున్నారు. అయితే ఇటీవల కొందరు నాయ కులు, ప్రముఖులు ఖాళీ స్థలాలకు పట్టాల కోసం ఆన్‌లై న్‌లో ధరఖాస్తు చేసుకున్న వివరాలు బయటికి రావడంతో అసలు వాస్తవాలు అవగతమయ్యాయి. ఇదేంటని వారిని ప్రశ్నిస్తే తాము ఆ స్థలాలకు ధరఖాస్తులు చేసుకున్నామని, అయితే విచారణలో వాటికి సంబంధించిన ఆధారాలు చూపించకపోతే ఆ స్థలం తమ పేరున రాద ని, కేవలం తాము ధరఖాస్తు మాత్రమే చేసుకున్నామ ని, ఆన్‌లైన్‌లో ఇంకా డిలీట్ అవలేదని చెప్పడం ఆశ్చ ర్యానికి గురి చేస్తోంది. అసలు మీకు ప్రభుత్వ స్థలా లపై ఆశ లేకపోతే మీరు ఎందుకు ఆన్‌లైన్‌లో పట్టా కోసం ధరఖాస్తు చేసుకుంటారని ప్రజలు నేరుగా ప్రశ్నిస్తు న్నారు. ఇటీవలధరఖాస్తు చేసుకున్నవారి వివరాలిలా ఉన్నాయి...

- దాట్ల మీనయ్య దగ్గర నుంచి 02.04.1992 మహ్మద్ యూసుఫ్ కొనుగోలు చేసిన ఇంటి నంబర్ 5-9-32/1, దరఖాస్తు: 76ఏపీఎల్‌బీడీ 230529 006728లో మొత్తం 480 గజాలు ప్రభుత్వ భూమిని నకిలీ పత్రాలతో ధరఖాస్తు చేసుకున్నారు.
- దాట్ల రామసుందరి దేవి నుంచి 02.04.1992లో మోరె భాస్కర్ కొనుగోలు చేసిన ఇంటి నంబర్ 5-9-32/2, ధరఖాస్తు : 76ఏపీఎల్‌బీ డీడీ230529 006730లో మొత్తం 480 గజాలు ప్రభుత్వ భూమికి నకిలీ పత్రాలతో ధరఖాస్తు చేసుకున్నారు.
- సదరు వ్యక్తి నుంచి 29.07.2016న రావి రాంబాబు కొనుగోలు చేసిన ఇంటి నంబర్ 4.6.142 పార్ట్ 1, దరఖాస్తు : 76ఏపీఎల్‌బీడీడీ 23061 9006914లో మొత్తం 311 గజాలు ప్రభుత్వ భూమికి నకిలీ పత్రాలతో ధరఖాస్తు చేసుకున్నారు.

**– నిద్రావస్థలో మున్సిపాలిటీ, రెవెన్యూశాఖ**

అసలు కొత్తగూడెంలో ఏం జరుగుతోంది... జిల్లా కేంద్రంలో ఇన్ని అనర్ధాలు, దారుణంగా కబ్జాలు జరుగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు.... అసలు ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన మున్సిపాలిటీ, రెవెన్యూశాఖలు ఏం చేస్తున్నాయి... అసలు ఈ రెండు శాఖల్లో ఉన్నతాధికారులు, కింది స్థాయి సిబ్బంది ఉన్నారా... లేరా.. అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఇంటి పట్టాల కోసం ధరఖాస్తులు చేసుకోవాలని చివరి అవకాశం మున్సిపాలిటీ ప్రజలకు ఇచ్చింది. ఇదే అదునుగా భావించిన మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఇంటి పట్టాల కోసం సర్వేలు చేస్తూ ఎక్కువ స్థలం ఎవరికైతే ఉందే వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేసే పనిలో పడ్డారు. మీ పేరు ఆన్‌లైన్ చేయాలంటే ఎంఆర్‌వో సార్ సంతకం చేయాలి... ఆయన సంతకం చేయాలంటే మాకు ఎంతోకొంత డబ్బులు ఇవ్వాలంటూ నేరుగానే డిమాండ్ చేస్తున్నారు. ఇంతెందుకు ఇవ్వాలని ప్రశ్నించిన వారి ఫైళ్లను పక్కన పెట్టి ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అంతా ఫ్రీ అని చెప్పినా మీరెందుకు వసూలు చేస్తున్నారని అడిగితే... ప్రభుత్వ చెప్పినట్లు అన్ని జరగవు... ఫైల్ మూవ్ కావాలంటే మీకు మా చేతులు తడపాల్సిందే నంటూ బాహాటంగానే బేరసారాలు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు... రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి లంచాలు వసూలు చేయడంలో ఉన్న ఉత్సాహం ప్రభుత్వ భూములను కాపాడటంలో ఎందుకు చూపించడం లేదంటూ జిల్లా వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర వీడి ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**– గూడెం మున్సిపాలిటీలో దామోదరుడి భాగోతం...**

కొత్తగూడెం మున్సిపాలిటీ జిల్లా కేంద్రంగా మారడంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. రియల్‌ఎస్టేట్ రంగంకు డిమాండ్ ఎక్కువైంది. అందుకే ఎక్కడ చిన్నపాటి స్థలం కనిపించినా దాన్ని కబ్జా చేసుకొని అధికారులకు ఎంతోకొంత డబ్బులు ముట్టజెప్పి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. అయితే భూముల ధరలకు రెక్కలు రావడంతో ప్రజా ప్రతినిధులు కూడా కబ్జాల బాట పట్టారు. తమ వార్డుల్లో ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా కానీ దాని చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసేసుకుంటున్నారు. సింగరేణికి సంబంధించిన కూల్చివేసిన క్వార్టర్లు, ఖాళీ స్థలాలు ఉన్నా కానీ వాటి చుట్టు అందరి ముందు రక్షణ కంచెలు ఏర్పాటు చేస్తున్నట్లు అందరిముందు చెప్పి ఎవరికీ తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా పట్టాల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. తీరా ఆ స్థలాల గురించి ప్రజలకు తెలిసి ఇదేమిటని ప్రశ్నించే సరికి ఆ భూమి వారి కబందహస్తాల్లో ఉండిపోతోంది. అయితే కొత్తగూడెం మున్సిపాలిటీలో ఎక్కువగా కబ్జాలు జరగడానికి దామోదరుడి భాగోతం ఉన్నట్లు తెలుస్తోంది. అంగబలం, అధికార బలంతో ఏం చేసినా చెల్లుతుందిలే అనుకొని ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కబ్జాకోరులు అందరూ ఏకమై ఖాళీ స్థలాల వివరాలు సేకరించి రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై కబ్జాలు చేసుకొని పట్టాలు కూడా పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కొత్తగూడెంలో జరుగుతున్న కబ్జాలను నియంత్రించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని, కబ్జాలను వెన్నంటే ఉండి చేయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**– ఈ విషయంపై కలెక్టర్‌ను కలుస్తాం : యెర్రా కామేష్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**




కొత్తగూడెంలో జోరుగా సాగుతున్న భూ కబ్జాలపై కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తాం. కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు కూడా లేని స్థలాలకు జీవో నంబర్ 76 ద్వారా ఇంటి పట్టాలు పొందేందుకు అక్రమ పద్దతిలో ధరఖాస్తులు చేసుకున్న ప్రజా ప్రతినిధుల భర్తలు, వారి బందవులపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిశాం. వినతి పత్రాన్ని కూడా అందించాం. పట్టణంలోని కొన్ని ఏండ్లుగా నివాసం ఏర్పర్చుకొని జీవనం కొనసాగిస్తున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవోనంబర్ 76ను తప్పుదోవ పట్టించే విధంగా కొంత మంది అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల భర్తలు, వారి బందువులైన వారు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని, వెంటనే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గూడెంలో ప్రజాప్రతినిధులందరూ దొంగలే అయ్యారు. ఎవరిని నమ్మే ప్రసక్తే లేదు. అధికారులు కూడా వారికి కొమ్ము కాస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఇదంతా జరుగుతోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి.

# నేరుగా సిఎంతోనే సంబంధాలు

**(మొదటి పేజీ తరువాయి..)**



ప్రతీ గ్రామంలో ఈరోజున నేరుగా సామాన్య ప్రజలే తనవద్దకు వచ్చి, వాళ్ళకి ఏం కావాలో అడిగి చేయించుకుంటున్నారని చెప్పారు. దీనివల్ల ప్రజాప్రతినిధికి-ప్రజలకు మధ్యన సత్సంబంధాలు ఏర్పడ్డాయన్నారు. తమ అదృష్టం కొద్దీ రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ కూడా పూర్తిగా సహకరిస్తున్నారని, ఏక్షణాన వెళ్ళి ఏది అడిగినా నిముషాల్లో ఉత్తర్వులు ఇచ్చి పంపుతున్నారంటూ మెచ్చా తన కృతజ్ఞతను ప్రకటించారు. ప్రధాన, అంతర్గత రహదారులు, పలు సంక్షేమ పథకాలు, పోడు పట్టాల పంపిణీ, మంచినీటి సదుపాయాలు ఇలా ఒకటేమిటి ప్రతీ రంగంలోనూ ముఖ్యమంత్రి అండదండలతో ఇప్పటిదాకా తాను రూ.400 కోట్ల పైచిలుకు అభివృద్ధిని సాధించానని నాగేశ్వరరావు సగర్వంగా చెప్పారు. నియోజకవర్గంలో 10వేల పోడు పట్టాలిచ్చానని, అశ్వారావుపేట తో పాటు తత్తిమా మండలాల ప్రధాన స్థానాల్లో సెంట్రల్ లైటింగ్ పనులు త్వరలో పూర్తికానున్నాయన్నారు. అశ్వారావుపేట మేజర్ పంచాయతీని మున్సిపాలిటీగా మార్చేందుకు కెటిఆర్ సహకరించారని, వచ్చే ఏడాది జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఇక్కడ ఆ హోదానే అమలవుతుందన్నారు. చివరికి మంచినీటి సమస్య పరిష్కారానికి నేరుగా ముఖ్యమంత్రి తన ప్రత్యేక నిధులనుంచి రూ.5కోట్లను మొన్నే విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. తన పరిధిలో ఎక్కడా రహదారులు లేని ప్రాంతాలు లేవని, నూటికి నూరుశాతం సిసి రోడ్లు పూర్తయ్యాయన్నారు. ఒక్క మట్టిరోడ్డు కూడా కనిపించదని, భవిష్యత్తులో సీతారామలిఫ్ట్ తో బాటు ఈ డిజైన్‌లో పొందుపరచిర ప్రతీ గ్రామానికీ సాగునీరందించేందుకు దృష్టి సారిస్తామని ఎంఎల్ఎ పేర్కొన్నారు. నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల వంటి అభివృద్ధి కెసిఆర్ చలవతో మాత్రమే చేసుకోగలిగామన్నారు.

**సిఎం తో నేరుగా సంబంధాల వల్లనే అసూయ :**

తనకు నేరుగా ముఖ్యమంత్రితోనే సంబంధాలున్నందున కొన్ని రాజకీయ శక్తులు తట్టుకోలేక పోతున్నాయని, వాళ్ళకి ఒకటే సమాధానం ఏమంటే.,ఈ సత్సంబంధాలను తను కేవలం ప్రజా శ్రేయస్సు కోసమే వినియోగిస్తున్న విషయాన్ని గ్రహించాలంటూ మెచ్చా నాగేశ్వరరావు సంచలన కామెంట్ చేశారు. తానేమీ తప్పు చేయడంలేదని, పార్టీలకతీతంగా ప్రజాసేవ చేస్తున్నానన్నారు. ఆసలామాటకొస్తే.,ప్రజలకోసమే తాను పార్టీ మారానని, గెలిచిన తరువాత చాలా కాలం తనకు రాజకీయ జన్మనిచ్చిన తెలుగుదేశాన్ని వదలలేదనే విషయాన్ని గమనించాలన్నారు. ఈ దశలో తుమ్మల నాగేశ్వరరావు, నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్, వంటి రాజకీయ ఉద్దండులతో పాటు, కొందరు ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు కూడా తనవద్దకు రాయబారం నడిపినా నీతి తప్పలేదన్నారు. కానీ కాలమాన పరిస్థితుల ప్రభావంతో తెలుగుదేశం కష్టాల్లో పడ్డ క్రమంలో, అధ్యక్షులు చంద్రబాబునాయుడికి పరిస్థితి వివరించి, ఆయన అనుమతి తీసుకున్నాకే నాటి టిఆర్ఎస్‌లో చేరానన్నారు. ప్రతిపక్ష ఎంఎల్ఎ హోదాలో ఏదో అధికారుల నమస్కారాలు తప్ప, ప్రజలకు తనవల్ల ఎలాంటి నిర్వాకం ఉండదని గ్రహించిన తరువాత మాత్రమే అధికార పార్టీలో ఇమిడిపోయినట్లు వివరించారు. 2014 ఎన్నికల్లోనే తాను విజయం సాధించాల్సి ఉండగా, కొన్ని స్వార్ధ శక్తుల వల్ల వెనకబడిపోయానని, చివరికి నిజాయితీనే నెగ్గి 2018లో తాను ఎంఎల్ఎ అయ్యానన్నారు. పార్టీలు చూడకుండా, ప్రాంతాల వివక్ష లేకుండా తాను ప్రతీ ఒక్కరికీ న్యాయం చేశానని, ఎంతమంది ఎన్ని కుయుక్తులు పన్నినా తన విజయాన్ని ఆపలేరని, ఎందుకంటే తాను ప్రజల మనిషినని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## డిష్యూం.. డిష్యూం..

నిరసనకు దిగారు. మంగళవారం వైయస్ఆర్‌నగర్ కాలనీలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి విచ్చేశారు. అంతకుముందు చేరుకున్న కాలనీవాసులు తమకు న్యాయం చేయాలని ఘర్షణకు దిగారు. మంత్రి కాన్వాయ్ వెళ్లిన తరువాత కాంగ్రెస్, బిఆర్‌యస్ నాయకుల సమక్షంలో రెండు పార్టీలకు చెందిన ప్రజలు సై అంటే సై అంటూ పోలీసులసాక్షిగా బాహీబాహీ కి దిగారు. అక్కడవున్న మహిళలు ఇండ్లు రాని లబ్దిదారులు గొడవ సృష్టించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన తమకు ఒక్క ఇల్లు కూడా రాలేదని ఎలాంటి సమాచారం లేకుండా అధికారులు హడావుడిగా ఏర్పాటు చేసిన డబుల్‌బెడ్‌రూమ్‌లు అర్హత కలిగిన వ్యక్తులకు కాకుండా కేటాయించారని దర్నాకు దిగారు. అధికార బిఆర్‌యస్ పార్టీలోని కొంతమంది కూడా తమకు ఇండ్లు రాలేదని పరస్పరం కొట్టుకున్నారు. విచక్షణా రహితంగా ప్రవర్తించిన ఇరు పార్టీల నాయకులను పోలీసులు శాంతింపచేయడానికి ప్రయత్నించినప్పటికి పరిస్థితి అదుపుతప్పింది. ఈ ఘర్షణలో రాళ్ళురువ్వడంతో ఓ కానిస్టేబుల్ సైతం గాయపడ్డాడు. మరో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు అక్కడకు చేరుకోవడంతో ఘర్షణ వాతావరణం మాటామాటా పెరిగి చివరకు కొట్లాటకు దారి తీసింది. వైయస్ఆర్‌నగర్ కాలనీకి వెళ్లిన వారిని వెంబడించి అధికార పార్టీ అనుచరులు కొట్టించారని ఆ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ లకావత్ సైదులునాయక్ ఆరోపించారు. బిఆర్‌యస్ డివిజన్ నాయకులు గుగులోత్ మోహన్ మాట్లాడుతూ కార్పొరేటర్ కావాలనే ఓ పథకం ప్రకారం బాధ్యత కలిగిన మంత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా అన్యాయం జరిగిన లబ్దిదారులు న్యాయం చేయాలని అడగటంలో తప్పులేదని కాంగ్రెస్ ముసుగులో రౌడీయిజం, గుండాయిజం చేయడం మంచిపద్దతి కాదని సూచించారు. ఇదిలావుండగా లబ్దిదారుల ఎంపిక పారదర్శికంగా జరిగిందని ఎక్కడా అవకతవకలు జరగలేదని అధికారులు వివరించారు. మొత్తం మీద డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు మాటా ఎలావున్నా ప్రశాంతంగా వున్న వైయస్ఆర్‌నగర్ కాలనీలో ఒక్కసారిగా గుంపులుగుంపులుగా చేరుకొని రెండు పార్టీల వారు అక్కడ ఘర్షణ వాతావరణం సృష్టించినతీరు బిఆర్‌యస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన శ్రేణులు ప్రజలు భయాందోళనలో బిక్కుబిక్కు ఎప్పుడు ఏ పరిస్థితులకు దారితీస్తాయోనని ఆందోళనలో వున్నారు.

# అనుమానాస్పదస్థితిలో డిగ్రీ విద్యార్థి మృతి

*చంద్రుగొండ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:* చంద్రుగొండ మండలం అంబేద్కర్‌నగర్ కాలనీలో అనుమానాస్పదంగా కంచర్ల మధు (25) మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగులోనికి వచ్చింది. బంధువులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... కంచర్ల రాములు, మరియమ్మ దంపతులకు ఇద్దరు అబ్బాయిలు మధు, గోపీచంద్‌లు ఉన్నారు. గోపీచంద్ పెళ్లి చేసుకొని హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. మధు తల్లిదండ్రుల వద్ద ఉంటూ సత్తుపల్లిలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తల్లిదండ్రులకు బస్టాండ్ ఏరియాలో నడుపుకుంటున్న దుకాణంలో చేదోడు వాదోడుగా ఉండేవాడు. తల్లిదండ్రి అదే దుకాణంలో నివాసించేవారు. మధు మాత్రం తమ సొంత ఇల్లు అంబేద్కర్





కాలనీలో నిద్రించేవాడు. రోజు మాదిరిగానే శనివారం రాత్రి కూడా గ్రామంలో ఊరేగిన గణనాథుని సంబురాల్లో ఆడి పాడి స్నేహితులతో సంతోషం పంచుకున్న మధు స్నేహితుడు సాయంతో 11 గంటల సమయంలో ఇంటి వద్ద దించి వచ్చినట్లు స్నేహితులు తెలుపుతున్నారు. మూడు రోజులు గడిచిన మధు ఆచూకీ తెలియకపోవడంతో అతని నిద్రిస్తున్న గదిలో నుంచి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు తండ్రి రాములుకు సమాచారం అందించి తండ్రి సమక్షంలో తలుపులు బద్దలు కొట్టి చూసేసరికి మధు ఉరేసుకొని మృతి చెందాడు. ఇది చూసిన రాములు బోరున విలపించారు. మధు మృతికి ప్రేమ వ్యవహారమేనా లేకుంటే మరేదైనా ఉందా అనే అనుమ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తండ్రి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ఇప్పటికే మృతదేహం పట్టుకు నేందుకు వీలు లేకపోవడంతో ఘటన వద్దనే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహానికి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## విశ్రాంత ఉపాధ్యాయుడు బహాటం మృతి

*మధిర,అక్టోబర్3ప్రభాతవార్త*




మధిర పట్టణం లడక్‌బజార్ ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బహాటం నర్సింహా రాజు(80) మంగళవారం తుదిశ్వాసవిడిచారు. ఈయన కొంతకాలంగా ఆరోగ్యసమస్యలతో బాదపడుతూ చికిత్స పొందుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈయనకు ముగ్గురు కుమారులు, కూతురున్నారు. ఈయన మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం,మల్లాదిహనుమంతరావు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు సూరంశెట్టికిశోర్,బాలరాజులతో పాటు పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయసంఘాలకు చెందిన నాయకులు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాలులర్పించారు.

## ఉచిత చేపపిల్లల పంపిణీ



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 03, ప్రభాతవార్త* జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి వచ్చిన ఉచిత చేపపిల్లలను మండల కేంద్రంలోనిపంచాయతీ కార్యాలయంలో మంగళవారం లబ్దిదారులకు జిల్లా మత్స్యశాఖాధికారి వీరన్నతో కలిసి ఎంపిడిఓఅన్నపూర్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వంపూర్తి ఉచితంగా చేపపిల్లలను ప ంపిణీ చేస్తుందని, మండల వ్యాప్తంగా ఉన్న 25 చెరువులకు సుమారు 3 లక్షలవివిధ రకాల చేపపిల్లలను పంపిణీ చేయనున్నామని, మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకునిలాభపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడా పద్మ, ఉప సర్పంచ్ పర్సా వెంకటేశ్వరరావు,ఎంపిటిసి కృష్ణారెడ్డి, ప ంచాయతీ సెక్రటరి ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన కాంగ్రేస్ నాయకులు



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 03, ప్రభాతవార్త* ఇటీవల కాంగ్రేస్ పార్టీలో చేరిన తుమ్మల నాగేశ్వరరావును ఆయన స్వగ్రామం గండుగులపల్లిలోమంగళవారం కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతోసత్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని పరిస్థితులను ఆయనకు వివరించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ తుమ్మల రాకతో కాంగ్రేస్ పార్టీ బలోపేతమైందని, నియోజకవర్గంలో కాంగ్రేస్ గెలుపు తధ్యమని అన్నారు. గాంధీ వెంట ములకలపల్లి మండల కాంగ్రేస్‌పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, నాయకులుఇనగంటి ప్రసాద్, దావా వెంకటరామయ్య, జమలయ్య, మాధవరావు, కృష్ణ, నర్సింహారావు తదితరులు ఉన్నారు

## మద్యాహ్న భోజన కార్మికులు భిక్షాటన



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 03, ప్రభాతవార్త* బడిపిల్లలకు మద్యాహ్న భోజనం వండి పెట్టేందుకు ప్రభుత్వం నుండి సకాలంలో బిల్లులు రాక తాము అప్పులు చేసి మరి విద్యార్థులకు వండి పెడుతున్నామని, దాని వల్ల అప్పుల పాలయ్యామని, తమ అప్పులుతీర్చేందుకు భిక్షాటన చేస్తున్నామని మద్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా భిక్షాటన చేస్తున్న వారు మంగళవారం రాజాపురం గ్రామంలో భిక్షాటన చేస్తూ ప్రజలకు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసిఆర్ తమకు ఇచ్చే జీతం కంటే రెండు వేల రూపాయలు అదనంగా ఇస్తామని ప్రకటన చేసి ఇంతవరకూ ఇవ్వలేదని, మెనూ ప్రకారం బడ్జెట్ పెంచలేదని, అసలు సకాలంలో బిల్లులు కూడా చెల్లించటం లేదన్నారు. గత కొన్ని రోజులుగా తాము సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయలేదని, తమ డిమాండ్లు సాధించే వరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు సీత, అనసూర్య, మహాలక్ష్మి, వెంకటరమణ, సావిత్రి, రంగమ్మ తదితరులు తెలియజేశారు.

## గ్రామాల్లో మట్టిలేని రోడ్ల లక్ష్యంగా కృషి

*గార్ల అక్టోబర్3 ప్రభాతవార్త:* గ్రామాల అభివృద్ధిలో భాగంగా అంతర్గత సిసిరోడ్ల నిర్మాణం చేపట్టి మట్టిలేని రోడ్లకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ అన్నారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ముల్కనూరు, మర్రిగూడెం, పుల్లూరు, రాజుతండా, పోచారం, పినిరెడ్డిగూడెం తదితర పంచాయితీలలో 4కోట్ల 14లక్షల డిఎంఎఫ్‌టి నిధులతో నిర్మించనున్న అంతర్గత సిసిరోడ్ల నిర్మాణానికి ఆమే ముఖ్య అతిధిగా పాల్గొని ఎంపిపి మూడ్‌శివాజీచౌహాన్, మండల బిఆర్ఎస్ పార్టి అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, ఆయా పంచాయితీలలోని సర్పంచ్‌లు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తు రోడ్ల నిర్మాణం, ట్యాంకుల నిర్మాణం, అందుబాటులోకి కుళాయిల ద్వారా ఇంటింటికి మంచినీరు అందించడం పలురకాల అభివృద్ధి పనులతో సౌకర్యవంతంగా గ్రామాలను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచులు అజ్మీర బన్సిలాల్, వట్టం జానకీరాణి, భూక్యబుజ్జి, మాళోత్ జ్యోతిశంకర్, భూక్యరాంబాబు హరిలాల్, భూక్య మోతిలాల్, నూనావత్ జ్యోతినర్సింహనాయక్, ధరావత్ సక్రు, శీలంశెట్టి రమేష్, బాణోత్ మంజుల, మన్నేపల్లి సుగుణాదేవి, తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



*నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:* వైరల్ ఫీవర్‌లు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ మాలతి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. హస్పిటల్ రికార్డులను ఆమె తనిఖీ చేసారు. అలాగే, పిహెచ్‌సి లోని ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. మహిళలకు అందచేస్తున్న వైద్య సేవలను ఆమె అడిగి తెలుసుకున్నారు. హస్పిటల్ ల్యాబ్‌ను, ఫార్మసీ మందులను ఆమె పరిశీలించారు. ఈ సందర్బంగా వైద్య సిబ్బందికి ఆమె పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, డాక్టర్ ఎన్.నాగమణి, పిడిఎంవో డాక్టర్ నిరోషా, ఎంఎల్‌హెచ్‌పిలు అనూష, ఉమామహేశ్వరీ, హెచ్ఇవోలు చంద్రశేఖర్, వీరన్న, ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, ఏఎన్ఎంలు నాగమణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన మాజీ చైర్మన్ మృతి

*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 02, ప్రభాతవార్త* మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయ మాజీ చైర్మన్ బోయినపల్లిపెద్ద సుబ్బారావు (60) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఎర్రగుంట లో ఆయన పార్థివ దేహాన్నిఎంపి నామా నాగేశ్వరరావు, శాసన సబ్యులు మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు తో పాటు పలువురు ప్రముఖులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఆటోనగర్‌కు స్థల కేటాయింపుపై హర్షం

*మహబూబాబాద్ టౌన్, అక్టోబర్03, ప్రభాతవార్త* మహబూబాబాద్ మున్సిపాలిటి గుమ్ముదూరు రెవెన్యూ పరిధిలో ఆటోనగర్‌కు 12ఏకరాల స్థలం కేటాయించడం పట్ల పట్టణ ఆటోమెకానిక్ యూనియన్, వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం యూనియన్ నాయకులు ఆటోనగర్‌కు స్థల కేటాయింపులో సహకరించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎడ్ల వేణు, బారాస నాయకులు జెర్రిపోతుల వెంకన్నగౌడ్, యూనియన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

## -ఎమ్మెల్సీ తాత మధు పిలుపు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాత మధు పిలుపునిచ్చారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుతో కలిసి ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నం సత్యనారాయణమూర్తి, స్వగ్రామం సీతారాంపురం గ్రామం వద్ద ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, భద్రాచలం నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, స్థానికుడైనా డా. వెంకట్రావు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా నిత్యం అందులో ఉండే అభ్యర్థినే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడుతుందని, అందులో భాగంగా భద్రాచలం నియోజకవర్గాన్ని గెలిపించుకుని కేసిఆర్‌కు కానుక ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం చిన్నబండిరేవు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సాగి శ్రీనివాసరాజు ఇంటి వద్ద కార్యకర్తలతో మాట్లాడారు. రామచంద్రపేట గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన రిటైర్డ్ ఉద్యోగి సోయం వీరస్వామి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎం.డీ.జానిపాషా, తునికి కామేశ్వరరావు, బొల్లి వెంకటయ్య, తెల్లం భీమరాజు, సర్పంచ్‌లు భూక్యా చందు, మట్టా వెంకటేశ్వరరావు, జెట్టి రామకృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.



## భూమి పట్టాలు ఇప్పించండి

### -తహసిల్దార్‌కు శ్రీనగర్ కాలనీ దళితుల మొర

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



గత 35 సంవత్సరాలుగా గోదావరి వరదల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిని సాగుచేసుకుంటున్న అసైన్డ్ భూములకు పట్టాలు ఇప్పించాలని శ్రీనగర్ కాలనీకు చెందిన దళిత రైతులు దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావుకు మంగళవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. గత 35 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్నామని, ఎన్నో సంవత్సరాలుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్నామని, ప్రభుత్వ అధికారులు అసైన్డ్ భూములకు పట్టాలు ఇప్పించి ఆదుకోవాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తామని, తమ ఆవేదనను తహసిల్దార్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ గ్రామరైతులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్‌లు చోరీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కేశవపట్నం గ్రామానికి చెందిన బత్తుల గోపి అనే వ్యక్తి ఇంట్లో గుర్తు తెలియని దుండగులు సెల్‌ఫోన్‌లను చోరీ చేశారు. గత రెండు రోజుల క్రితం బత్తుల గోపి తండ్రి మృతిచెందడంతో సమీపంలో ఉన్న ఒక ఇంట్లో సెల్‌ఫోన్‌లను పక్కన పెట్టి నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని దుండుగులు ఆ సెల్‌ఫోన్‌లను చోరీ చేశారు. 5 సెల్‌ఫోన్‌లు చోరికు గురైనట్లు బాధితుడు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## మధ్యాహ్న భోజన కార్మికులు భిక్షాటన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు మంగళవారం లక్ష్మినగరం గ్రామంలో భిక్షాటన చేపట్టారు. కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం తమ గోడును పట్టించుకోవడం లేదని, అందుకు నిరసనగా భిక్షాటన చేస్తున్నట్లు పలువురు మధ్యాహ్న కార్మికులు తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## ఆర్ఐటీఐ కృష్ణసాగర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆర్ఐటీఐ కృష్ణసాగర్‌లో సిబ్బంది, విద్యార్థులు పాల్గొని శ్రమదానం, గార్డెనింగ్, క్యాంపస్‌లో పరిసరాల పరిశుభ్రత, హాస్టల్, కార్యాలయం, వర్క్‌షాపులన్నీ శుభ్రం చేశారు. ప్రధాన గేట్‌ను, కార్యాలయబోర్డును నవనీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానాబాధ్యులు, కార్యాలయ సిబ్బంది, సాంకేతిక సిబ్బంది, విద్యార్థులందరూ చురుకుగా పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు కుల ధృవీకరణ పత్రాలు కరెంట్ కార్యాలయాల్లో అందజేయండి

### -ఏఏఈ ఉపేందర్

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



కరెంటు కనెక్షన్ ఉండి ఎస్సీ, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను సారపాక ఏఏఈ కార్యాలయంలో, బూర్గంపహాడ్ సబ్ స్టేషన్ నందు కరెంటు కార్యాలయంలో అందించాలని మంగళవారం ఏఏఈ ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సారపాక క్లస్టర్‌కు సంబంధించిన సారపాక తాళగొమ్మూరు, కోయగూడెం, నాగినేనిప్రోలు, ఇరవెండి, మోతే, కృష్ణసాగర్, ముసలిమడుగు పంచాయతీల పరిధిలోని వారు సారపాక కార్యాలయంలో అందించాలని, బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర, సోంపల్లి, లక్ష్మీపురం, టేకుల చెరువు, నకిరేపేట, పినపాక పట్టి నగర్, ఉప్పు సాక తదితర గ్రామపంచాయతీల పరిధిలో వారు బూర్గంపహాడ్ సబ్ స్టేషన్ నందు అందించాలని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం నుంచే ప్రత్యేక రాయితీలు కుల ధృవీకరణ పత్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. అలాగే మీటర్ కలిగిన లబ్ధిదారుడు చనిపోయినట్లయితే మరణ ధృవీకరణ పత్రంతో పాటు అతని వారసులు  కుల ధ్రువీకరణ పత్రం అందించవచ్చు అని తెలిపారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## స్పెషల్ డిఎస్సీని నిర్వహించి ఆదిమ తెగల నిరుద్యోగులతో భర్తీ చేయాలి: జీఎస్‌పీ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



మంగళవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకి రాములు కలిసి ఐటీడీఏ ఏవో జనరల్ డేవిడ్ రాజుకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గత ప్రభుత్వాలు తరహాలో రాష్ట్రంలో ఉన్నటువంటి ఉట్నూరు ఏటునాగారం భద్రాచలం ఐటీడీఏల పరిధిలో స్పెషల్ డిఎస్సిని నిర్వహించి, 5వ షెడ్యూల్ ప్రాంతం ఉన్నటువంటి ఆదిమ తెగల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రస్తుత బీఆర్ఎస్ సర్కారుకు ఉందని అన్నారు. నియోజకవర్గ ఎంపీ, ఎమ్మెల్యేలు నిరుద్యోగుల గురించి ఏనాడు రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడ లేదని, అలాగే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్ల రాష్ట్ర సర్కారు పరిపాలనలో షెడ్యూల్ ఏరియా అన్ని శాఖలలో ఉద్యోగ నియమకాలు ఐటీడీఏ పరిధిలో చేపట్టకుండా దిక్కుమాలిన టీఎస్పీఎస్సీ ద్వారా చేపట్టడం ద్వారా ఆదిమ తేగలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆదిమ తెగల నిరుద్యోగులతో ఉద్యమ కార్యచరణ చేపట్టి ఉద్యమం బలోపేతం చేయుటకు కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. భద్రాచలం బిఈడీ కళాశాల తరహాలో భద్రాచలంలో న్యాయ కళాశాలను ప్రభుత్వము తక్షణమే మంజూరు చేయాలని ఈ యొక్క వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఏపీవో వినతిపత్రంలో ఉన్న అంశాలపై ఐటీడీఏ పీఓతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

## గుర్కా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జవ్వాది కుటుంబం

*చర్ల ప్రభాతవార్త:*

చర్ల మండలంలో గుర్కాగా పని చేస్తున్న రాజేందర్ బహదూర్ ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందటంతో అతని కటుంబం వీదిన పడింది. నేపాల్ నుండి చర్ల మండలానికి జీవనోపాధి కొరకు వచ్చిన బహదూర్ కుటుంబంకు మంగళవారం జవ్వాది కుటుంబ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ జవ్వాది మురళీ కృష్ణ చేతుల మీదుగా రూ.10వేల నగదు, 25 కేజీల బియ్యం, రూ.2వేల విలువ చేసే నిత్యావసర సరుకులను రాజేంద్ర తండ్రి పద్దం బహదూర్, కుమార్తె చంద్రకళకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరికి ఆపద వచ్చినా ఆదుకునేందుకు తాము ముందుంటామని, తమ కుటుంబం ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీకోసం మేమున్నాం కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్, చీమకుర్తి భద్రం, జర్నలిస్టులు గడ్డం మణికుమార్, తోటమల్ల రమణమూర్తి, పఠాన్ మహబూబ్, శివరాజుల కిషోర్, ఎర్రమిల్లి కిరణ్, గూబ సురేష్, లంకా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మితో నెరవేరనున్న పేదల సొంతింటి కల

**-కాంగ్రెస్ వచ్చేదిలేదు రూ.5లక్షలు ఇచ్చేదిలేదు- లబ్ధిదారులకు ధృవీకరణపత్రాల పంపిణీలో 'లింగాల'కొండబాల'**





మధిర,అక్టోబర్3(ప్రభాతవార్త)

ప్రతి పేదకుటుంబానికి స్వంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహలక్ష్మిపథకాన్ని అమలుచేస్తున్నదని జిల్లాపరిషత్ ఛైర్మన్ లింగాలకమల్ రాజ్, టిఎస్ సిడిసి ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు అన్నారు. మంగళవారం మధిర మండల కేంద్రంలోని రెడ్డిగార్డెన్స్ లో గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరు ధృవీకరణపత్రాలను అందించే కార్యక్రమాన్ని ఎంపిడివో షేక్ సిలార్ సాహేబ్ అధ్వర్యంలో నిర్వహించారు. మధిర మండలంలోని ప్రతి గ్రామపంచాయితీకి 22నుండి25మంది లబ్దిదారులకు, మున్సిపాలిటీ పరిధిలోని 22వార్డులకు చెందిన 500మంది లబ్దిదారులకు పత్రాలను అందచేసారు. లింగాల, కొండబాల మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు తమప్రభుత్వం వస్తే రూ.5లక్షలు ఇస్తామంటూ గ్యారంటీపేరుతో కొందరునాయకులు ప్రచారాలు చేస్తున్నారని, ఆపార్టీలు అధికారంలోకి వచ్చేదిలేదు, ఇచ్చేదిలేదని, ఇప్పుడు, ఎప్పుడూ కెసిఆర్ ప్రభుత్వమే ఉంటుందన్నారు. గతపాలకుల హయాంలో గృహనిర్మాణశాఖ ఓ కుంభకోణాలకు నెలవుగా మారిందని, కేవలం మూడురంగులు వేసుకుంటేవాలు ఇల్లు కట్టుకోకున్నా బిల్లులు రూపంలో దళారులు పంచుకునే వారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిర్వహించిన సమగ్రసర్వేతో గుర్తించిన 7లక్షల ఇండ్లులేని పేదలకు ఇంటినిర్మాణాలు చేయాలన్న సంకల్పంతో డబుల్ బెడ్ రూం స్కీం ప్రారంభించడంజరిగిందన్నారు. అయితే ప్రభుత్వస్థలాలు లేకపోవడం ఇతర కారణాలతో గృహనిర్మాణాలను లబ్దిదారులే చేసుకునేందుకు వీలుగా రూ.3లక్షలను మంజూరుచేస్తూ గృహలక్ష్మిపథకాన్ని అమలుచేసేందుకు సిఎం కెసిఆర్ నిర్ణయించారన్నారు. ఎటువంటి నిబంధనలు లేకుండా లబ్దిదారులు వారికి నచ్చినరీతిలో ఇంటిని నిర్మాణం చేసుకోవచ్చునని, మూడువిడతలుగా బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఎవరికి ఎటువంటి కమీషన్లు ఇవ్వనవసరం లేదని అన్నారు. తక్షణమే ఇండ్లనిర్మాణాలు ప్రారంభించుకోవాలని, సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలుచేస్తున్న సిఎం కెసిఆర్ ను దీవించి మూడోసారి సిఎంగా చేయాలని మధిరలో గులాబీజెండాను ఎగురవేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎఎంసిఛైర్మన్ బంధంశ్రీనివాసరావు, ఎంపిపి మెండెంలలిత, మున్సిపల్ ఛైర్ పర్సన్ మొండితోకలత, వైస్ ఛైర్ పర్సన్ శీలంవిద్యాలత, ఆత్మఛైర్మన్ గుర్రంరామారావు, రైతుబంధు కన్వీనర్ చావావేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు పోరాట ఫలితమే దళిత బంధు అమలు



సత్తుపల్లి, అక్టోబర్ 03, (ప్రభాతవార్త):

సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల క్రితం జివోఎంఎస్ 8 ద్వారా 1100 దళిత బంధు యూనిట్లు మంజూరు చేసినప్పటికీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లబ్దిదారులను ఎంపిక చేయకుండా నాన్చుడు దోరణి అవలంభిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అనుబంధ దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు . సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దళిత సంఘాల నాయకులు యంగల సురేష్, మాగంటి శ్రీనివాస్, వెక్కిరాల ప్రభాకర్, ఎం. రమేష్, ఇ. ఉదయ్, కాంతారావు, నాగరాజు, రవి కృష్ణ బలరామ్, నరేష్ లు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ పోరాట ఫలితంగానే సత్తుపల్లి వచ్చిన మంత్రి కేటీఆర్ దళిత బంధు అమలు చేస్తామని ప్రకటించారని వారు అన్నారు. నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన సుమారు 2 వేల మంది దళితులతో కల్లూరు ఆర్డీఓ కార్యాలయం ముందు గత నెల 29న కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడి చేయడంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హడావిడిగా 30న జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇస్తామని మంత్రిచే అనిపించారని వారు అన్నారు. మంత్రి చేసిన దళిత బంధు మంజూరు ప్రకటనను మేము స్వాగతిస్తున్నామని వారు అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ కాకముందే యంత్రాంగాన్ని ముమ్మరం చేసి వెంటనే దళిత బంధు లబ్దిదారుల జాబితాలో వారు కోరుకున్న యూనిట్లు వె ంటనే ఎంపిక చేసి ఇవ్వాలని వారుడిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా దళిత బంధు కంటి తుడుపు చర్యగా ఉండకూడదని, మంత్రి మాటను ఆచరణలో పెట్టాలని ఎ మ్మెల్యే సండ్రకు వారు సూచించారు. దళిత బంధు పేరుతో నియోజకవర్గంలోని దళితులను మోసం చేయాలని చూస్తే రాజకీయంగా ఎమ్మెల్యేను దళితులు ఓట్లు ద్వారా గుణపాఠం చెబుతారని దళిత సంఘాల నాయకులు సురేష్, శ్రనివాస్; ప్రభాకర్, రమేష్ లు హెచ్చరించారు.

# సత్తుపల్లిని జిల్లాగా ప్రకటించే బాధ్యత మాది

## గృహలక్ష్మీ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, అక్టోబర్ 03, (ప్రభాతవార్త):

సత్తుపల్లిని కొత్త జిల్లాగా ప్రకటించే బాధ్యత మాదేనని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మహిళలకు గృహలక్ష్మీ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ప్రకటించారు. సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో 587 మంది లబ్దిదారులకు గృహలక్ష్మీ మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ 30వ తేది సత్తుపల్లి బహిరంగ సభలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అందరూ కలిసికట్టుగా ఉండి సారి జరిగే ఎన్నికలలో ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, అనంతరం మీ అందరి కోరిక మేరకు సత్తుపల్లిని జిల్లాగా చేసి తీరుతానని మంత్రి కేటీఆర్ అన్న విషయాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ( ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే 33 జిల్లాలు ఏర్పాటు చేశారని, సత్తుపల్లిని జిల్లా చేయడానికి వెనకాడే ప్రసక్తేలేదని ఎమ్మెల్యే సండ్ర వె ంకట వీరయ్య ఈ సందర్భంగా అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఇళ్ల నిర్మాణాలలో ఎన్నో అవకతవకలు జరిగాయని, నేడు ప్రభుత్వం మధ్య దళారులు లేకుండా నేరుగా మహిళ ఎకౌంట్లో రూ. 3లక్షలు ప్రభుత్వం జమ చేస్తుందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, ఇజిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, డిసిసిబి ఛైర్మన్ చల్లగుళ్ల కృష్ణయ్య, కమిషనర్ కె. సుజాత, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన 'ఆశా'లు



మధిర,అక్టోబర్3(ప్రభాతవార్త)

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న నిరసనదీక్షలు నిరసన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయాన్ని ముట్టడించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు శీలంనర్సింహారావు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా అరకొరవేతనాలతో పనిచేస్తున్న ఆశావర్కర్లకు ప్రభుత్వం పనికి తగిన వేతనాన్ని అందించాలని డిమాండ్ చేసారు. ఈమేరకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పిఎశ్రీనివాస్ కు అందచేసారు.

## డబుల్ చేతకాక గృహలక్ష్మిపేరుతో మరోనాటకం

**-లబ్దిదారులకు ఒక్క రూపాయి బిల్లురాదన్న 'కాంగ్రెస్'నాయకులు**



మధిర,అక్టోబర్3(ప్రభాతవార్త)

డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు చేతకాక గృహలక్ష్మి పేరుతో ఎన్నికల ముందు కొత్తనాటకానికి సిఎం కెసిఆర్ తెరతీసారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గ కేంద్రంలోని కేశవభవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏగ్రామంలో చూసినా కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తాయని, తెలంగాణ ఉద్యమం జరుగుతున్నా కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ లబ్దిదారులకు రెండువిడతలా బిల్లులు చెల్లించిందని, చివరిబిల్లులు చెల్లించకుండా కెసిఆర్ ప్రభుత్వం పదేళ్ళుగా మోసం చేసిందన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని ప్రగల్భాలు పలికి పదేళ్ళుగా ప్రజలను మోసంచేసారన్నారు. గృహలక్ష్మి మంజూరుపత్రాలను ఇచ్చి ఇండ్లు నిర్మించుకోండని భరోసా ఇస్తున్న నాయకులను పెట్టుబడులు పెట్టి బిల్లులు వచ్చినప్పుడు తీసుకోవాలని లబ్దిదారులు కోరాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ అబద్దాల మాయమాటలు మభ్యపెటే హామీలకు ప్రజలు నమ్మేస్థితిలో లేరని, కాంగ్రెస్ అధికారంలోకి రావడంఖాయమని, ప్రతి అర్హులైన లబ్దిదారునికి రూ.5లక్షలు గృహనిర్మాణానికి ఇస్తామని కిశోర్ తెలిపారు. పలువురు నాయకులు ఈసమావేశంలో ఉన్నారు.

## వాసు బాబుకు నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, అక్టోబర్ 03, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామ ఉప సర్పంచ్ బొడ్డు శ్రీనివాస రావు (వాసుబాబు ) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి వాసు బాబు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సోదరుడు బీఆర్ఎస్ నాయులు బొడ్డు శివ బాబును పరామర్శించి వాసుబాబు మృతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే సం డ్ర వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చర్మన్ ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి, ఎంపిపి దొడ్డా హైమావతి, మాజీ ఆత్మ ఛైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# మా పోడు భూములు మాకే ఇవ్వాలి

**-న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

*చర్ల ప్రభాతవార్త:*

1986 నుండి పోడు కొట్టుకొని సాగు చేసుకుంటున్న భూములను ఫారెస్ట్ అధికారులు గుంజుకుని అక్రమంగా నిర్బంధాలకు గురిచేసి కేసుల పాలైన మాకు భూములు లేకుండా చేశారని, తక్షణమే ఆ భూములను తిరిగి మాకు అప్పగించాలని కోరుతూ మంగళవారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి



ముసలి సతీష్ మాట్లాడుతూ.. 1986లో పోడు కొట్టుకొని అనేక నిర్బంధాలు ఎదుర్కొని కేసులపాలై రక్తం చిందించిన ఆ భూముల్ని చర్ల మండలం లింగాల కాలనీకి చెందిన వాసులకి కాదని వేరే వాళ్ళు పట్టా చేయించుకోవడాన్ని నిరసిస్తున్నామని, తక్షణమే ఆ భూముల్ని లింగాల కాలనీ ఆదివాసీలు అయిన పేద ప్రజలకు ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీగా కోరారు. భూములపై సర్వే నిర్వహించి లింగాల కాలనీ ప్రజలకు పట్టాలిప్పించాలని, అక్రమంగా పట్టాలు చేపించుకున్న వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగుతామని వారు అన్నారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ మండల నాయకులు సిరిగిడి నరేష్, బొర్ర సమ్మక్క, సప్కా నాగలక్ష్మి, అలివాల రమణ, భద్రమ్మ, బాయమ్మ, లక్ష్మి, శ్రీలత, సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ వితరణ

*సారపాక, ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సారపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న గాంధీనగర్‌కు చెందిన బానోతు కావేరి అమ్మాయికి ఐటీసీ కాంట్రాక్టర్ దుర్గాప్రసాద్, ఐటీసీ హెచ్ఆర్ చంగల్‌రావు, మార్కెట్ డైరెక్టర్ శ్రీను చేతుల మీదుగా సైకిల్‌ని అందజేశారు.

## రామయ్య సేవలో అహోబిల రామానుజ చిన్నజీయర్‌స్వామి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని మంగళవారం అహోబిల రామానుజ చిన్నజీయర్ స్వామి దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సాదరంగా ఆహ్వానం పలికారు. ముందుగా అహోబిల రామానుజ చిన్నజీయర్‌స్వామి అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ చేశారు.

## చంద్రబాబు నిర్దోషిగా విడుదల అవ్వాలని సుదర్శన హోమం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

చంద్రబాబు నిర్దోషిగా విడుదల అవ్వాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామివారి అనుబంధ ఆలయం అయిన ఎంతో శక్తివంతమైన శ్రీ యోగానంద నృసింహ స్వామివారి ఆలయంలో సుదర్శన హోమము నిర్వహించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ .. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి తెలుగు రాష్ట్రాలను ఎంతో అభివృద్ధి చేసి యావత్ ప్రపంచంలో కూడా గుర్తింపు తెచ్చుకున్న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిన విషయం విధితమేనని, చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తున్న చంద్రబాబు నిర్దోషిగా విడుదల అవ్వాలని ఆయన కుటుంబం సుభిక్షంగా ఉండాలని, మరల అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ఈ సుదర్శన హోమం నిర్వహించడం జరిగిందని అన్నారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తికి తీవ్రగాయాలు

*రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

విద్యుత్‌షాక్‌కు గురై ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని కంచపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగింది. గ్రామానికిచెందిన గొంగళ్ల కిరణ్ గ్రామంలో విద్యుత్ మరమ్మతులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదేక్రమంలో సాయంత్రం గ్రామంలోని ముదిరాజ్ కాలనీలో విద్యుత్ సమస్య తలెత్తడంతో ఈవిషయం కిరణ్ దృష్టికి తసుకరాగా ఎల్సీ తీసుకుని స్తంభం ఎక్కి విద్యుత్ మరమ్మతులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో చేయి పూర్తిగా కాలిపోయి కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌కు తరలించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని విద్యుత్ అధికారుల ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## జూనియర్ స్టేట్ మీట్‌కి సునీత్‌కుమార్, రౌణక్ ఎంపిక

*జనగామ టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

సూర్యాపేటలో జరిగే జూనియర్ నేషనల్ మీట్‌కి ఎంపికైనందుకు సునీత్‌కుమార్, రౌణక్‌లను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహ్మద్ అఫ్జల్, కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి మరిపెల్ల రవిప్రసాద్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోఎడ్యుకేషన్ లో ఏఐటి మొదటి సంవత్సరం చదువుతున్న గుల్లూరి సునీత్‌కుమార్ అండర్ 16విభాగంలో షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం పొంది గోల్డ్‌మెడల్, హ్యామర్‌త్రో విభాగంలో ద్వితీయ స్థానం పొంది సిల్వర్ మెడల్, ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతునన జగదంపల్లి రౌణక్ అండర్ 18 హ్యామర్‌త్రో విభాగంలో తృతీయస్థాయం పొంది బ్రౌంజ్ మెడల్‌ను ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన సౌత్‌జోన్ స్టేట్ లెవల్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి సాధించి ఈనెల 20న సూర్యాపేటలో జరిగే జూనియర్ నేషనల్ మీట్‌కి ఎంపికైనందుకు సునీత్‌కుమార్, రౌణక్‌లను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహ్మద్ అఫ్జల్, కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి మరిపెల్ల రవిప్రసాద్ వారిని ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. 20న జరిగే జూనియర్ నేషనల్ మీట్‌లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావాలని రౌణక్, సునీత్‌కుమార్‌లను కోరారు. జాతీయస్థాయి సెలక్షన్‌కు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, అధ్యాపకులు శేఖర్, శశినందిని పటేల్, గణేష్, కావర్తి శ్రీనివాస్, తిరుమలేశ్, మధు, శిరీష, తోటి విద్యార్థులు వారిని అభినందించారు.



## 5న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేద్దాం

*బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :*



జీపీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని ఇందుకు మండలం నుంచి పెద్దఎత్తున సిబ్బంది సబకు తరలిరావాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు కొమురెల్లి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో కారోబార్లు, సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కారోబార్లు ప్రభాకర్, బాబుగౌడ్, నాగయ్య, లలిత, శ్రీనివాస్, అశోక్, సిబ్బంది అంజి, దయాకర్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని, ఇచ్చిన హామీ అమలుకు నోచుకోనందున తిరిగి సమ్మెబాట పట్టాలని సంఘం యోచిస్తున్న నేపథ్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల కారోబార్లు, సిబ్బంది 5న ఉదయం 9గంటల వరకు మండలకేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ వద్దకు చేరుకోవాలన్నారు. అక్కడి నుంచి పలు వాహనాలలో తరలివెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*కొడకండ్ల, అక్టోబరు 3 ప్రభాతవార్త :*



మండలంలోని రంగాపురం గ్రామానికిచెందిన బీఆర్‌ఎస్‌సీనియర్ నాయకులు దూదిమెట్ల సోనాబాయి సతీమణి స్వర్ణలత హైదరాబాద్‌లో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా ఆమె భౌతికదేహాన్ని మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరి సైదులు, గ్రామపార్టీ అధ్యక్షులు మద్దెల భిక్షపతి, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ దుబ్బాక భాస్కర్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వల్లూరి రామస్వామి, మండల యూత్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, బొబ్బిలి కనకయ్య, యాదవసంఘం కార్యదర్శి వల్లపు అనిల్, మాజీ సర్పంచ్ వల్లూరి సోమల్లు, వార్డుసభ్యులు శ్రీను, రవి, సీనియర్ నాయకులు దర్గయ్య రామచంద్రు, ఆంజనేయులు, లచ్చయ్య, రణధీర్ పాల్గొన్నారు.

# నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త: భూమి, ఇళ్లు కోల్పోయిన ప్రతీ నిర్వాసితుడికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అందులో భాగంగా ప్రతీ ఒక్క అర్హుడికి వంద గజాల ఇళ్ల స్థలాన్ని ఇస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో గంగాబిషన్ బస్తీలో ఏర్పాటు చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాయాబజార్, ఎస్ఆర్టీ కాలనీ, వనమా నగర్, రైల్వే నిర్వాసితులకు సుమారు 400 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. పట్టాలు పొందిన వారందరికీ గృహలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తామని, సంవత్సరం లోగా ఇళ్లు నిర్మించుకోవాలని అన్నారు. ఇతరత్రా



కారణాల వల్ల అందుబాటులో లేని 60 మందికి మరికొన్ని రోజుల్లో ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సింగరేణి జీఎం శాలెంరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, ఎంపీటీసీలు ఇళ్ల పరమేష్,ఆర్తీ మక్కడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్2 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్2 రాత పరీక్షల్లో అర్హత సాధించిన 177 పోస్టుల భర్తీ కోసం సింగరేణి ప్రధాన కార్యాలయంలో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనను నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం పర్సనల్ బసవయ్య మాట్లాడుతూ... మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని చెప్పారు. తొలిరోజు 85 మంది అభ్యర్థులకు గాను 75 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించడం జరిగింది. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం అభ్యర్థులను సింగరేణి ప్రధాన ఆస్పత్రి మెడికల్ పరీక్షల కోసం పంపి అనంతరం వారికి నియామక పత్రాలను అందజేస్తామని అన్నారు. మిగిలిన వారి సర్టిఫికెట్లను బుధవారం పరిశీలన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, డీజీఎం వేణుగోపాలరావు, పర్సనల్ మేనేజర్ సీఎస్ మూర్తి, డీవైపీఎంలు నాగేశ్వరరావు, కే.సంతోష్ కుమార్, శివకుమార్, అధికారులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో సైకోలా మారిన వ్యక్తి

పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త: పాల్వంచ జయమ్మకాలనీలో జట్బుట్ రమేష్ అనే వ్యక్తి మద్యం మత్తులో సైకోలా ప్రవర్తించాడు. నలుగురు వ్యక్తులపై రాడ్డుతో దాడి చేశాడు. సదరు సైకో వ్యక్తి రమేష్ సుజాత అనే మహిళ కిరాణాషాపులో మద్యం సేవించి డబ్బులు చెల్లించకపోవడంతో ఈ గొడవ జరిగినట్లు బాధితులు తెలిపారు. వారి తలపై బలంగా కొట్టి దాడికి దిగాడు. వెంటనే వారిని వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒక మహిళ, ముగ్గురు పురుషులు ఉన్నారు. ఇదనదరు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు.

## ఫంక్షన్ హాల్‌లో దాడికి పాల్పడిన 11 మంది రిమాండ్‌కు తరలింపు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 3 - ప్రభాతవార్త: ఈ నెల 1వ తేదీన పాల్వంచ మండలంలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి గుడి ప్రాంతంలో ఉన్న శ్రీవిజయదుర్గ ఫంక్షన్ హాల్‌లో పిల్ల అప్పలనాయుడు మనుమరాలి బారసాల వేడుకను నిర్వహించారు. క్యాటరింగ్ సిబ్బందికి, ఫంక్షన్ నిర్వహించే వారికి మధ్య వాగ్వాదం రావడం వల్ల ఫంక్షన్ సిబ్బంది క్యాటరింగ్ వారిని పంపించివేశారు. క్యాటరింగ్ సిబ్బందిలో ఒకడైన రాకేష్ వారి ఊరిలో కొందరు వ్యక్తులకు చెప్పాడు. అప్పుడు జగన్నాధపురం గ్రామానికి చెందిన ధర్మసోత్ వంశీ, జాటోత్ నరేష్, గుగులోత్ సాయి, మాలోత్ శ్రీను, ధర్మసోత్ మహేందర్, ధర్మసోత్ సాయిచంద్, మూడ్ భద్రు నాయక్, ధర్మసోత్ యుగేందర్, గుగులోత్ రాకేష్, బానోత్ అఖిల్, ధర్మసోత్ నరేందర్ అనే 11 మంది వ్యక్తులు ఫంక్షన్ నిర్వహించే వారిపై దాడి చేశారు. ఈ దాడిలో మంత్రి అప్పలనాయుడు, జెక్కిరెడ్డి వేణుగోపాలరెడ్డి, జక్కిరెడ్డి సతీష్‌రెడ్డి, సాయి ప్రకాష్‌రెడ్డిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చినందుకు దాడి చేసిన 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించడం జరిగింది.

## బెల్టుషాపుల్లో కల్తీ మద్యం విక్రయాలు

పాల్వంచ క్రైం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త: పాల్వంచలోని బసవతారకం కాలనీలో ఓ బెల్టుషాపులో కలీనత మద్యం విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం రావడంతో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా బెల్టు షాపు విక్రయిస్తున్న మహిళను ఎక్సైజ్ వారికి బార్‌షాపులో నుంచే తీసుకొస్తున్నామని, వారే కల్తీ చేసి తమకు మందు ఇస్తున్నారని వివరించింది. తాము ఎటువంటి కల్తీ చేయడం లేదని, బార్‌షాపులోనే మద్యం కల్తీ జరుగుతున్న సదరు మహిళ ఎక్సైజ్ అధికారులకు వివరించింది.






## జీవో 142ను రద్దు చేయాలి

పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



142 జీవో రద్దు పోరాట కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును కోరారు. కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యేను కలిసి జీవో గురించి పూర్తిగా వివరించి ఆయన మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామకృష్ణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సోమ్లా, యశోద, ఆశాలు పాల్గొన్నారు.

## మండల జనరల్ సెక్రటరీగా జక్కుల శ్రీనివాస్

### - నియామక పత్రం అందజేసిన ఎడవల్లి

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 3 - ప్రభాతవార్త: లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా జక్కుల శ్రీనివాస్ నియమితులయ్యారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని రైటర్‌బస్తీలో ఉన్న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు సకినాల వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు డీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎడవల్లి కృష్ణలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, జలీల్, చారీ, జరీనా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన నూతన న్యాయమూర్తులు

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను నూతనంగా బాధ్యతలుచేపట్టిన న్యాయమూర్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగూడెం రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నియమితులైన కే.సాయిశ్రీ, మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నియమితులైన శివనాయక్, భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నియమితులైన సూరిరెడ్డి మంగళవారం జిల్లా జడ్జిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి వారికి అభినందనలు తెలిపారు.



# ప్రతీ ఓటరు తమ ఓటుహక్కును పరిశీలన చేసుకోవాలి

### - ఓటరు జాబితా పరిశీలకురాలు బాలమాయా దేవి

కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త: ప్రతీ ఓటరు తమ ఓటుహక్కును పరిశీలన చేసుకోవాలని ఓటరు జాబితా పరిశీలకురాలు బాలమాయాదేవి అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, తొలగింపులు, నమోదు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 1092 పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు భద్రాచలంలో 2, కొత్తగూడెంలో ఒక నూతన పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు కు ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. 1950 కంట్రోల్ రూమ్‌కు, ఎన్‌జీఆర్ఎస్ పోర్టల్‌కు ఓటరు నమోదు ఎపిక్ కార్డులు జారీ ప్రక్రియపై 155 ఫిర్యాదులు రాగా వాటన్నింటినీ పరిష్కరించినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 9,45,094 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 4,61,315 మంది పురుషులు, 4,83,741 మంది మహిళలు, 38 మంది ట్రాన్స్‌జెండర్లు నమోదైనట్లు చెప్పారు. ఈసమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, డీఈవో రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవో శిరీష, ప్రత్యేక ఉప కలెక్టర్ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామా .. ఏమీ ఖర్మ ...!

(మొదటి పేజీ తరువాయి..)

వారి దర్శనంలో భాగంగా ముందుగా గౌతమీ నది పుణ్యస్నానం ఆచరించి అనంతరం స్వామి వారిని దర్శించుకుంటున్నారు. అంతటి పవిత్రమైన గౌతమీ నది పుణ్యస్నానఘాట్‌లను గత వారం రోజుల నుండి పూర్తి స్థాయిలో మూసివేసి పోలీసు పహారాను ఏర్పాటు చేయడంపై రామభక్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. వేలాది కిలోమీటర్‌ల నుండి కోటి ఆశలతో శ్రీసీతారామచంద్రస్వామి వార్ల దివ్యమూర్తుల దర్శనం కొరకు వచ్చి గోదావరి పుణ్యస్నానం ఆచరించి స్వామి వారిని దర్శించుకుని జన్మసుకృతం చేసుకుందామని వస్తున్న భక్తులకు స్థానిక అధికారుల నిర్ణయాలతో నివ్వెరపోతున్నారు. రామా .. నీ భక్తులకు ఇదేమి ఖర్మ కనీసం చెంబుడు పుణ్యజలాలను శిరస్సుపై చల్లుకునే భాగ్యం మాకు లేదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-ప్రమాద సంఘటనను బూచిగా చూపి స్నానఘటాలను మూసేస్తారా ..?**

గత నెల 28వ తారీఖున గణనాధుల నిమజ్జనం సందర్భంగా గోదావరి స్నానం ఆచరించడానికి వచ్చిన భక్తుల్లో ముగ్గురు భక్తులు గోదావరిలో గల్లంతవ్వడం .. సమీపంలో ఉన్న పోలీసు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఇద్దరిని కాపాడటం ఒక బాలుడు ప్రమాదానికి గురికావడం విధితమే. అయితే ఆ సంఘటన జరిగిన మరుసటి రోజు నుండి గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందని, ప్రమాదాలు పొంచి ఉందనే భావనతో గోదావరి ఒడ్డును నిర్మించిన పుణ్యస్నానఘాట్‌లను పూర్తిగా మూసివేసి రేయింపగళ్ళు పోలీసు పహారాను ఏర్పాటు చేశారు. దీనిపై సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు శ్రీసీతారాముల దర్శనంలో భాగంగా పుణ్యస్నానమాచరించడానికి అవకాశం కల్పించాలని వేడుకున్నా అధికార యంత్రాంగం కరుణించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక యుగంలో ఒక ప్రమాద సంఘటనను చూసి దానిని ఏ విధంగా నివారించాలని, ఏ విధంగా ముందుకు వెళ్ళాలి అని ఆలోచించాల్సిన అధికారులే వెనుకడుగు వేయడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనేక పుణ్యక్షేత్రాలలో పుణ్యస్నానఘాట్‌ల వద్ద స్నానమాచరించేందుకు అవసరమైన రక్షణ కవచాలను



ఏర్పాటు చేసి భక్తులకు సహకరిస్తున్నారు. ఇంతటి పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో మాత్రం అటు పంచాయతీ అధికారులు కానీ, ఇటు నీటి పారుదల శాఖ అధికారులు కానీ ఎటువంటి వసతులు కల్పించకపోవడంపై హిందూ ధార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, తక్షణమే భక్తులకు పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రణాళికబద్ధంగా రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసి భక్తుల మన్ననలు పొందాలని సూచిస్తున్నారు. పోలీసు, పంచాయతీ, నీటి పారుదల, దేవస్థానం అధికారుల సమన్వయంతో ప్రయత్నిస్తే భద్రాచలం నందు భక్తులకు మరిన్ని సేవలు అందించవచ్చునని భక్తులకు ఆశిస్తున్నారు. కనీసం గోదావరి పుణ్యస్నానం భాగ్యం కల్పించలేకపోయిన పైపులైన్‌ల ద్వారా అన్న గోదావరిలో నుండి నేరుగా కరకట్ట సమీపంలో నది జలాలు ఏర్పాటు చేస్తే పుణ్యస్నానం చేసినట్లుగా భావిస్తామని భక్తులు కోరుతున్నారు.

**-మహాలయ పితృపక్షాల వేళ మహాతిప్పలు**

పితృముక్తి క్షేత్రమైన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రంలో పవిత్ర గోదావరి నది తీరం వద్ద గత నెల 30వ తారీఖు నుండి ఈ నెల 14వ తేదీ పెద్దల అమావాస్య వరకు మహాలమ పితృపక్షాలు జరుగుతున్నాయి. పితృదేవతలకు మహాలయ తర్పణాలు, సర్వేకారుణ్య పిండప్రధానాలు ఈ రోజులలో పితృముక్తి దివ్యక్షేత్రమైన భద్రాచలంలో నిర్వహించి పుణ్యస్నానం ఆచరించాలని వచ్చిన భక్తులకు నిరాశ మిగిలింది. దేశ నలుమూలల నుండి అనేక




మంది భక్తులు వ్యయప్రయాసాల వెచ్చించి భద్రాచలం విచ్చేసి పుణ్యగోదావరిలో స్నానం ఆచరించి పితృకార్యాలు నిర్వహించుకుంటారు. అంతేకాకుండా అనేకమంది కుటుంబీకుల మరణానంతరం అస్థికాలను పవిత్ర దివ్యక్షేత్రమైన భద్రాచల గోదావరి నదిలో నిమజ్జనం చేసి అస్థిక నిమజ్జన కర్తలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి గోదావరి నది స్నానం ఆచరిస్తారు. ఇట్టి పితృముక్తి కార్యక్రమాలకు, అస్తిక నిమజ్జన కర్తలకు గోదావరి నదీ తీరంలో కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, నది స్నానం చేయడానికి అవకాశాలు లేకపోవడంతో వారు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల నుండి గోదావరికి అవతలి ఒడ్డున జన సమూహాలలోనే ఈ కార్యక్రమాలను నిర్వహించడంపై ఇటు భక్తులు, అటు నిమజ్జన కర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను, ప్రజాప్రతినిధులను గోదావరి నదిలో అస్థికల నిమజ్జనానికి, పిండప్రధానాలకు అవకాశం కల్పించాలని వేడుకుంటున్నారు. మునుపెన్నడూ ఇటువంటి పరిస్థితి చూడలేదని, మొట్టమొదటి సారిగా ఇటువంటి సంఘటనలు చూస్తున్నామని స్థానికులు అధికారుల తీరును ఎప్పుపబడుతున్నారు. గోదావరి నదీ సమీపంలో ఉన్న శాఖ కేశఖండన శాలను భద్రత కారణాల వలన తెరవలేకపోయినా తాత్కాలికంగా గతంలో నిర్వహించిన కేశఖండన శాలలో అవకాశం కల్పించకపోవడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తులు మొక్కులు తీర్చుకోవాలనే కోరికతో రామాలయ సమీపంలో ఉన్న మంగళ షాపుల వద్ద కేశాలను తీపించుకుని హుండీలో సమర్పించిన సంఘటనలు చోటుచేసుకున్నాయి.

**-ఉపాధి కోల్పోయిన బ్రాహ్మణ, చిరువ్యాపారులు**

గోదావరి నది తీరంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఆర్థికంగా ఆధారపడి వందల కుటుంబాలు జీవిస్తున్నాయి. నిత్యం గోదావరి పుణ్యస్నానాలతో కలకలలాడుతూ ఉండే గోదావరి స్నానఘాట్‌ల వద్ద చిరువ్యాపారులు భక్తులకు అవసరమైన పూజా సామాగ్రిలను అందుబాటులో ఉంచి భక్తులకు సేవలందిస్తూ ఆర్థికంగా జీవనం సాగిస్తున్నారు. అదేవిధంగా పవిత్ర పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పుణ్యస్నానాలు ఆచరింపుజేస్తూ దశదినకర్మకాండలను నిర్వహిస్తూ అస్థికల నిమజ్జనకర్తలకు, పిండ ప్రధాన కర్తలకు అందుబాటులో ఉంటూ ఆర్థికంగా అనేక బీద బ్రాహ్మణ కుటుంబాలు జీవిస్తున్నాయి. స్నానఘాట్‌లు మూసివేయడంతో గోదావరి నది వైపు ఎటువంటి జనసమూహం రాకపోవడంతో పూర్తిగా చిరువ్యాపారాల దుకాణాలు మూతబడ్డాయి. పురోహిత్యాన్నే నమ్ముకుని జీవనం సాగిస్తున్న బీద బ్రాహ్మణులకు జీవనభృతి లేక అవస్థలు పడుతున్నారు.

**-స్నానఘాట్‌లు మా పరిధిలోకి రావు .. దేవస్థానం ఈవో**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రంలో స్వామి వారి దర్శనంతో పాటు అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న గోదావరి స్నానఘాట్‌లను మూసి వేయడంపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి రమాదేవిని ప్రభాతవార్త వివరణ కోరగా గోదావరి నది పరివాహక ప్రాంతం, స్నానఘాట్‌లు దేవస్థానం పరిధిలోకి రావని, అవి పూర్తిగా గ్రామపంచాయతీ, నీటి పారుదల శాఖ అధికారులకు సంబంధించినదని, వాటిపై పూర్తి బాధ్యత వారే వహించాల్సి వస్తుందని అన్నారు.

భక్తులకు పుణ్యస్నానాలకు ఆచరించడానికి అవసరమైన సౌకర్యాలు, స్నానఘాట్‌ల పరిశుభ్రత పంచాయతీ అధికారులు నిర్వహిస్తారని అన్నారు.

# గెలుపు గుర్రాలకు బీఎస్పీ టికెట్లు

**- కొత్తగూడెం బరిలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

**- బీఎస్పీ రాష్ట్ర చీఫ్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్, నేషనల్ కో ఆర్డినేటర్ రంజీగౌతమ్**

**కొత్తగూడెం, అక్టోబర్ 3 – ప్రభాతవార్త:**

అనుక్షణం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసి వారికి బీఎసీప పార్టీ బీఫామ్ ఇస్తుందని పార్టీ రాజ్యసభ సభ్యులు, నేషనల్ కో ఆర్డినేటర్ రంజీ గౌతమ్, రాష్ట్ర చీఫ్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లు స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో వారు కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థిగా కామేష్ పేరును ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. బహిరంగ, అంతర్గత సర్వేలలో కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పీకి గెలుపు అవకాశాలు ఉన్నాయని తేలిందన్నారు. న్యాయవాది యువకుడు స్థానిక సమస్యలపై అలుపెరుగని



పోరాటాలు చేస్తున్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్‌కు కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. జనరల్ అసెంబ్లీ స్థానంలో అగ్రవర్ణ ఆదిపత్యాలకు వ్యతిరేకంగా పార్టీని బలోపేతం చేయడంలో కామేష్ చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు.కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంపై అధిష్టానం పెట్టుకున్న ఆశల కంటే రెట్టించిన ఉత్సాహంతో కుఆమేష్ ముందుకు వెళ్తున్నారని అన్నారు. పార్టీ సభ్యత్వాలు, బూత్ కమిటీ సమావేశాలు, నియోజకవర్గాల్లో పర్యటనలు, ప్రజా సమస్యలు, ఇలా ప్రతీ అంశంలో అందరికంటే ముందుండి అధికార పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదిగి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అండబలం, ఆర్థికబలం, అగ్రవర్ణ ఆదిపత్యం ఒక దిక్కు బీసీ, దళిత, గిరిజన, మైనార్టీ, బహుజన వర్గాల ఆశాజ్యోతిగా కామేష్ ఇంకో దిక్కు నిల్చున్నారని అన్నారు.

ప్రజలు న్యాయం వైపు నిల్చొని భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు వారు ఎదుర్కొనే సేమస్యలకు దూరంగా ఉండే వారిని ఈ సారి జరిగే ఎన్నికల్లో ప్రజలు కూడా దూరం పెట్టాలని సూచించారు. కామేష్‌ను కొత్తగూడెం అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శరత్, వినయ్, సోనులు అభినందనలు తెలిపారు.



# లకింపూర్‌కేరీ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**-వ్యకాస ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మ దగ్ధం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపు మేరకు వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, ఎస్‌కేఎం సంఘాలతో కలిసి దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను మంగళవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. లకింపూర్‌కేరీ ఘటనలో నలుగురు రైతులు, ఒక విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఆశిష్‌కుమార్‌మిశ్రాపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, భూక్యా రమేష్, బొల్లి సత్యనారాయణ, మర్మం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

# ఖమ్మంలో నివాసం ఉండేందుకు ప్రజల మొగ్గు

**-ఇక్కడి ప్రజలకు కావాల్సిన అని సౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేయడం జరిగింది**

**-మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వంను గెలిపిస్తే ఇంతకు రెండింతల అభివృద్ధిని చూస్తా**

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరం 12వ డివిజన్ రాధాకృష్ణ నగర్‌లోని శ్రీ తులసి వనంలో అపార్ట్మెంట్ నందు పోలవరపు శ్రీకాంత్, మన్నే కిషోర్‌కుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో నివాసం ఉండేందుకు ప్రజలు మొగ్గు చూపుతున్నారని, ఇక్కడి ప్రజలకు కావాల్సిన అని సౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేయడం వల్ల ఇటీవలే కాలంలో కమ్యూనిటీ లివింగ్‌కి ప్రజలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఒక అధ్యయనం ప్రకారం గడచిన ఐదేళ్ల క్రితం ఖమ్మం నగరంలో 88 అపార్ట్మెంట్‌లు ఉంటే, అది నేడు 700కు పైగా పెరిగాయని, ఇదంత ఖమ్మం నగరంలో జరిగిన అభివృద్ధే కారణం అని, ప్రజా అవసరాలు గుర్తించి కోట్లాది రూపాయాలు వెచ్చించి రోడ్లు, డ్రైన్‌లు, మార్కెట్‌లు, లకారంలో పలు ఆహ్లాద క్రీడలు, మినీ పార్కులు, ఆట స్థలాలు, ఓపెన్ జిమ్‌లు, ఇలా అనేకం ప్రజలు అందించామని అన్నారు. ఇవన్నీ ప్రజలు అర్ధం చేసుకోవాలని, గడచిన తొమ్మిదేళ్ళ క్రితం ఖమ్మం ఎలా ఉందని, నేడు ఎలా ఉందని, ఇంత అభివృద్ధి ఎప్పుడైనా ఊహించారా అని అన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వంను గెలిపించిన ఇంతకు రెండింతల అభివృద్ధిని చూస్తారని, అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఇచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమ్మేళనంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం,



కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వరరావు, వల్లభనేని రామారావు, నంబూరి ప్రసాద్, దేశభక్తుని హేమంత్, దిలీప్ చౌదరి, రమేష్, సుబ్బారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## పూర్తి పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇస్తున్నాం

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరం 8వ డివిజన్ వైఎస్ఆర్ నగర్‌లో రూ.5.80కోట్లతో నిర్మించిన 91 డబుల్ బెడ్ రూం ఇళ్లు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు కూడా ఆత్మగౌరవంతో బతకాలి అన్నదే సీఎం కేసీఆర్ సంకల్పమని, అందుకు అనుగుణంగానే రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వమే కట్టించి, పేదలకు పంపిణీ చేస్తున్నదని అన్నారు. పైసా ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి నిరుపేదలను కొత్తింట్లోకి పంపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి, వారికి ఇస్తున్నామని పేర్కొన్నారు. లబ్ధిదారులతో కలిసి ఇండ్ల ప్రవేశం చేయడం, పాలు పొంగించడం అనందంగా ఉందన్నా రు. ఖమ్మంలో నలు దిక్కుల అభివృద్ధి చేసుకున్నామని, కార్పొరేషన్‌లోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు రావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇన్ని నిదులు గతంలో ఎప్పుడైనా చూసారా చెప్పాలన్నారు. ఇది మన బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ మన ప్రభుత్వాన్ని గెలిపించుకుని మరింత అభివృద్ధి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్‌కుమార్, ఆర్ అండ్ బి శ్యాం ప్రసాద్, కార్పొరేటర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-వందల కోట్ల సంక్షేమ పథకాలకై చెక్కులు అందిస్తున్నందుకు సంతోషంగా ఉంది**

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంగళవారం వీడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు 68 లబ్ధిదారులకు గాను రూ.68లక్షలు, 42 మంది బీసీ బందు ఆర్ధిక సహాయంకు గాను రూ.42లక్షలు, 26 మంది లబ్ధిదారులకు గాను మైనార్టీ బందు, ఆర్ధిక సహాయంకు గాను రూ.26లక్షలు మొత్తం రూ.1.36కోట్ల విలువైన చెక్కులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా పంపిణీ చేశారు. పేదలకు, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు ఈ క్యాంపు కార్యాలయంలో అందించడం జరిగిందన్నారు. దాదాపు వందల కోట్ల రూపాయలు ఈ వేదిక ద్వారా అందించడం చాలా సంతోషంగా ఉందని, ఇది నాకు దేవాలయంతో సమానమని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతిని ఆకాంక్షించి, పేదలందరరూ తన కాళ్ళ మీద తాము ఎదగాలని, తమకు చేతనైన వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని ఆర్ధికంగా ఉన్న స్థితికి తీసుకెళ్లేందుకు అందిస్తున్న ఈ పథకం ద్వారా ఆర్ధిక సాయం అందుకున్న వారందరికీ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని మీకు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంను మీరు కాపాడుకోవాలని కోరారు. కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టే విధంగా మనం ఈ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ ఎర్పాటు చేసిన భోజనాలను మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించి, వారికకి స్వయంగా వడ్డించారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం తప్ప ఇన్ని వేల కోట్ల నిధులు ఎవ్వరూ తేలేరు



**-పలు అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ చేతులమీదుగా శంకుస్థాపన**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలో పలు డివిజన్‌లలో రూ.2.48 కోట్లతో పలు అభివృద్ధి పనులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేశారు. 4వ డివిజన్ రాజీవ్ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట వద్ద మున్సిపల్ సాధారణ నిధులు రూ.63.99 లక్షలతో నిర్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పార్క్‌ను ప్రారంభించారు. అనంతరం స్పోర్ట్స్ కిట్స్, టీ షర్ట్స్‌లను పంపిణీ చేశారు. 30వ డివిజన్ సుందరయ్య నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.30లక్షల నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 51, 52వ డివిజన్ సరిత క్లినిక్ సెంటర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.50లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ఇప్పటికే అన్ని రోడ్లు, కాల్వలు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న అరకొర పనులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్ప ఇన్ని వేల కోట్ల నిధులు ఎవ్వరూ తెలేరు అని, ఇచ్చే ప్రభుత్వం కూడా రాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ విజన్ ఉన్న నాయకులు కాబట్టే నేను అడిగినన్ని నిధులు తీసుకురాగలిగినం అని చెప్పారు. ఖమ్మంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్ళీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్ల కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా ఛైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి, ముక్కాల కమల, బుర్రి వెంకట్ కుమార్, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, పసుమర్తి రాం మోహన్, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, ముక్కాల రాజేష్, బుర్రి వినయ్‌కుమార్, కన్నం ప్రసన్న కృష్ణ, శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారులను గ్రామసభ ద్వారా ఎంపిక చేయాలి

**-తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన వ్యకాస**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** అర్హులైన పేదవాళ్ళకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని, లబ్ధిదారులను గ్రామసభ ఆమోదం ద్వారా ఎంపిక చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యకాస ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు మంగళవారం ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు, దళిత బంధు పథకం అమలు చేయాలని పెన్షన్‌లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, అర్హులైన వారికి పథకాలు అందించడంలో విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకుడు మర్మం చంద్రయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, యలమంచి వంశీకృష్ణ, యాసా నరేష్, కొండపల్లి శ్రీధర్, నిమ్మల మధు, రమేష్, వీర్రాజు, అచ్చిరాజు, కొమురం చంటి, మహేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.




# యువత క్రీడా సామాగ్రితో నైపుణ్యాన్ని చాటాలి

**-నియోజకవర్గ క్రీడా ప్రాంగణాలకు కిట్లు పంపిణీ**

**-కేసీఆర్ హయాంలోనే క్రీడలకు ప్రాధాన్యత**



మణుగూరు,అక్టోబర్03,(ప్రభాతవార్త.

పినపాక నియోజకవర్గంలోని యువత రాష్ట్రప్రభుత్వం అందజేస్తున్న క్రీడాసామాగ్రిని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ప్రభుత్వవిప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. మంగళవారం మణుగూరులోని కిన్నెర కళ్యాణమండపంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో క్రీడ ప్రాంగణాలకు పలురకాల క్రీడాసామాగ్రిని అందజేశారు. కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాలలో ముందంజలో వుందని, నియోజకవర్గానికి ఒక స్టేడియం నిర్మాణంతోపాటు, రాష్ట్రంలోని 24వేల గ్రామాలను లక్ష్యంగా ఎంచుకొని 19వేల గ్రామాలలో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశామని అన్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ జాతీయ స్థాయిలో రాణి ంచి కేసీఆర్ పేరు నిలబెట్టాలన్నారు. తాను స్వతహాగ క్రీడాకారుడినైన ందున తనవంతు సహకారం క్రీడాకారులకు ఎల్లవేళలా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

మణుగూరు,అక్టోబర్03,(ప్రభాతవార్త.



మణుగూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం స్వచ్ఛ కళాశాల కార్యక్రమాన్ని ప్రిన్స్ పాల్ డాక్టర్ బి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగివుండాలని తద్వార సాధారణ ప్రజలను చైతన్యపరచి స్వచ్ఛ సమాజాన్ని నిర్మించాలని కోరారు. జాతీయస్థాయి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ అన్నిరకాల రోగాలపట్ల అవగాహన కలిగివుండటంతోపాటు వాటికి కారణమైన బ్యాక్టీరియాపై పోరాటం చేయాల్సిన అవసరాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణాన్ని విద్యార్థులు శుభ్రపరిచారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు వదంతులను నమ్మవద్దు

మణుగూరు,అక్టోబర్03,(ప్రభాతవార్త.



ఆధార్ కార్డు అప్డేట్ చేసుకుంటేనే, ఇకెవైసీ నమోదు చేస్తేనే రేషన్ లేదా పింఛన్ వస్తుందనే వదంతులను మండల ప్రజలు నమ్మవద్దని తహశీల్దార్ రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధార్ అప్డేట్ చేయడానికి డిసెంబర్ 14వరకు గడువు వుందని, ఇంకా పొడిగించే అవకాశం వుందని, ప్రజలు మీసేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాయొద్దని, తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని, ఆధార్ అప్డేట్ విషయంలో ప్రజలకు అనుమానాలు వుంటే నేరుగా తహశీల్ కార్యాలయంలో తమను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**-మండల ప్రజల డిమాండ్**

అశ్వాపురం,అక్టోబర్03,(ప్రభాతవార్త.

అశ్వాపురం మండలకేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని 24గ్రామపంచాయతీల ప్రజలు నూతన ఆధార్కోసం, ఆధార్ అప్డేట్ కోసం, ఇకెవైసీ పలురకాల ఆధార్ సంబంధిత పనులకొరకు మణుగూరు, సారపాక, భద్రాచలం వెళ్ళవలసి వసు_ందని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డబ్బు వృధాతో పాటు కాలయాపన జరుగుతుందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మండలకేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## సీసీరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించిన జెడ్పీటీసీ

అశ్వాపురం,అక్టోబర్03,(ప్రభాతవార్త.



మండలంలోని జగ్గారం పంచాయతీలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణపనులను మంగళవారం జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ ప్రార ంభించారు. ఈ కార్యక్రమంలో జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, వైఎస్ఆర్పీపీ కంచుగట్ల వీరభద్రం, ఏనుగుల సత్యనారాయణరెడ్డి, దైద నారాయణరెడ్డి, సూదిరెడ్డి గోపిరెడ్డి, బొల్లు కొండలు, బొల్లు సతీష్, జెన్ని రాజశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతి 20 శాతంగా ప్రకటించాలి: టీపీటీఎఫ్

భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ధరల సూచీ పట్టికలను, కుటుంబ జీవన వ్యయ ప్రమాణాలను పరిగణనలోనికి తీసుకోకుండా ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా ఐదు శాతం మధ్యంతర భృతి(ఐఆర్)ని ఏకప్రక్షంగా ప్రకటించడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నట్లు, వెంటనే ఐఆర్ను 20శాతంగా ప్రకటించి ఉత్తర్వులను సవరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అతి తక్కువ మధ్యంతర భృతిని ప్రకటించడాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన అనంతరం మునిగడప రామాచారి మాట్లాడుతూ.. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మధ్యంతర భృతిని వర్తింపజేయకపోవడం అన్యాయమని, వారికి కూడా మధ్యంతర భృతి చెల్లించబడునట్లు ప్రభుత్వ ఉత్తర్వులు సవరించాలని కోరారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు గత సంవత్సరం జూలై, ఈ సంవత్సరం జనవరి, జూలై నుండి మూడు విడతలుగా చెల్లించవలసిన డీఏ బకాయిలు 10.95 శాతం నేటికీ పెండింగ్లో ఉండటం విచారకరమని, వెంటనే డీఏ బకాయిల ఉత్తర్వులను విడుదల చేయాలని, ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వమని అనేక సందర్భాలలో చెప్పుకుంటున్న ప్రభుత్వం పీఆర్సీలు, డీఏలు, ఆర్థిక చెల్లింపులను రాజకీయ కోణంలో చూడవద్దని వెంటనే సంఘాలతో చర్చించి ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ర్యాలీ

**-జర్నలిస్టులకు,పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు వెంటనే కేటాయించాలి**

మణుగూరు రూరల్,అక్టోబర్ 03 (ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో మంగళవారం అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సమస్యలపై గళమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాదు..పాలకుల పాలన విధానాన్ని మార్చాలంటూ అంబేద్కర్ సెంటర్నుండి తెలంగాణ చౌరస్తా వరకు కొమ్ము నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మణుగూరు పట్టణంలో ఆక్రమ ఆక్రమణలకు గురవుతున్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను రక్షించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమికను పోషించిన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, అదేవిధంగా పేదలకు ప్రభుత్వ భూముల్లో ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భాగస్వామ్య సంస్థలైన సింగరేణి, బీటీపీఎస్ వంటి సంస్థలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నారు. అలాగే అటవీ హక్కుల చట్టం-2006 ప్రకారం పోడుసాగు దారులందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని, వారిపై పెట్టిన కేసులను తొలగించాలన్నారు. గొత్తి కోయలకు క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్, రేషన్, ఇన్కంమ్, ఓటర్ఐడి కార్డులు ఇచ్చి మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో రాష్ట్ర ఐఎన్టీయూసి ఉపాధ్యక్షులు డాక్టర్ శంకర్నాయక్, మండల నేత గురజాల గోపి, బీఎస్పీ నాయకులు అలెం కోటి, కూచిపూడి బాబు, నెల్లూరి నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, పొలేటి విజయలక్ష్మి, బచ్చల భారతి, నూరుద్దీన్, సోమేశ్గౌడ్, అఖిలపక్ష రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోట్ల, జానా రెడ్డిని కలిసిన తాటి





దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 3, (ప్రభాతవార్త):
టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, మాజీ మంత్రి జానా రెడ్డిని హైదరాబాదులోని వారి వారి స్వగృహాలలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు విడివిడిగా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ సమీకరణల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో జేష్ఠ సత్యనారాయణ చౌదరి తదితరులు న్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

పెనుబల్లి రూరల్, అక్టోబర్ 03, (ప్రభాతవార్త):
అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేయలేరని, మంగళవారం అరెస్టు అయిన సిఐటియు, సిపిఎం నాయకులను ఉద్దేశించి కాంగ్రెస్ స త్తుపల్లి నియోజకవర్గ నాయకులు డా. మట్టా దయానంద్, డా.రాఘమయిలు అన్నారు. అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన ఆర్డీవో కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చే యడంలో సోమవారం అర్ధరాత్రి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చెలమలా విఠల్, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయిలను అర్ధరాత్రి అరెస్టు చేయడంతో మంగళవారం కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, ఆయన సతీమణి డా.రాఘమయిలు వియం బంజర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించపోగా, ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన వ్యక్తం చేసే హక్కును కాలరాసి ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రయ త్నం చేస్తుందని ప్రభుత్వానికి చిత్త శుద్ది ఉంటే అంగన్‌వాడీ , మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బతుకమ్మ
# చీరలు పంపిణి



గార్ల, అక్టోబర్3 (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న తెలంగాణ బతుకమ్మ చీరలను మండల పరిధిలోని రాజుతండా, పీక్యతండా గ్రామాలలో ఇల్లందు శాసనసభ్యరాలు బాణోత్ హరిప్రియానాయక్ పాల్గొని ఆయా సర్పంచులతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టె బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రతియేటా తెలుగింటి ఆడపడుచులకు బతుకమ్మ చీరలను సంప్రదాయంగా అందించడం జరుగుతుందని సూచించారు.
గ్రామాలలో యువత చెడువ్యసనాలకు లోనుకాకుండా క్రీడలపై దృష్టి సారించి తమ నైపుణ్యాలను వెలికితీయాలని ఇల్లందు శాసనసభ్యరాలు బాణోత్ హరిప్రియానాయక్ సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడాసామాగ్రిని ఆమె చేతుల మీదుగా పంపిణి చేశారు. మండలంలోని అన్ని పంచాయితీలలో క్రీడలను ప్రోత్స హిస్తు క్రీడామైదానాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ సహకారంతో 11లక్షల50వేల వ్యయంతో 33క్రీడాకిట్టులను ఆయా పంచాయితీలో యువతకు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు.

## రైతులపట్ల కేంద్రం తీరుపై వామపక్షాల అగ్రహం



ఇల్లందు,అర్బన్,అక్టోబర్03 (ప్రభాతవార్త):
రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై వామ పక్షల అగ్రహం వ్యక్తం చేస్తు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీని నిర్వహించికేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ధగ్ధం చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించినాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న, రైతులకు వ్యతిరేకంగ తీసుకోని వస్తున్న చట్టాలను పూర్తి వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రైతులకుగిట్టుబాటు కలిపించే ఎంఎస్‌పీ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, స్వామినాథం కమీషన్ సూచించిన అంశాలనుఅమలు చేయాలని, రాతపూర్వకంగా ఒరైతు వ్యతిరేఖ చట్టాలను రద్దు చేస్తామని ఇచ్చిన హమీని నిలువుకోలన్నారు. లేని పక్షంలో మరోసారి దేశవ్యాప్తింగరైతాంగ పోరాటం చేయాల్సి వస్తున్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు ఎస్‌ఏ నబి, చంద్ర అరుణ, దేవరకొండ శంకర్, డీ. ప్రసాద్, మోకాళ్ళరమేష్, నాయిని రాజు, యాకుబ్, ఆర్ఎస్‌బోస్, నాగేశ్వరావు, సారంగపాణి, రామ్‌సింగ్, నాగేశ్వరరావు, యాదగిరి, నాగేశ్వరరా వు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ అభివృద్ధి కోసం పనిచేయాలి : జీఎం



ఇల్లందు,అర్బన్,అక్టోబర్3, (ప్రభాతవార్త):
మనం పనిచేసే సంస్థ అభివృద్ధి కోసం పాటు పడితే మనం అభివృద్ధి చేందుతామని ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. మంళవారంకారుణ్య నియామక ఉత్తర్వులను అందజేస్తున్న క్రమంలో కొత్తగా విధుల్లోకి చేరే యువతకు సింగరేణి చరిత్ర, దాని భవిష్యత్తు ప్రణాళిక తదతర అంశాలగురించి వివరించారు. విధుల పట్ల శ్రద్ద అంకితభావం కలిగి ఉండాలన్నారు. రక్షణతో కూడిన విధులను నిర్వహించాలన్నారు. అనంతరం ఇద్దరికి నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యమంలో సింగరేణి అధికారులు మల్లారపు మల్లయ్య, పంజాల శ్రీనివాసు, డీవైజీఎం పర్సన్ మోహన్‌రావు, శివకుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్ చిత్ర ప్రొడ్యూసర్‌ని కలిసిన భట్టు



కామేపల్లి, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):
రజాకార్ చిత్ర ప్రొడ్యూసర్‌ని భట్టు నాగేశ్వరరావు మంగళవారం కలిశారు . ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు అమర్‌సింగ్ తిలావత్, రజాకర్ సినిమా ప్రొడ్యూసర్ సత్యనారాయణ వివిధ జిల్లాల నాయకులు, జాతీయ నాయకులను భట్టు నాగేశ్వరరావు కలిశారు. ఇల్లందు నియోజకవర్గంలోని గిరిజనుల సమస్యలపై చర్చిం చారు. రజాకార్ సినిమా తీసిన ప్రొడ్యూసర్ సత్యనారాయణని అభినందించారు. ముందు ముందు మరిన్ని సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా సినిమాలు రూపొందించి తెలంగాణ బిడ్డలకు మరీన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## తిలక్‌నగర్‌ను ప్రభావిత ప్రాంతంగా గుర్తించండి



ఇల్లందు,అర్బన్,అక్టోబర్03, (ప్రభాతవార్త):
జేకే5 ఓసీ విస్తరణకు సంబందించి నూతనంగ ఏర్పాటు చేస్తున్న పూలపల్లి ఓసికి సంబంధించి తిలక్‌నగర్ పంచాయతీని సైతం ఓసీ ప్రభావితనిర్వాసిత ప్రాంతంగ గుర్తించేలా చూడాలని స్థానిక ప్రజలు మంగళవారం తహల్దార్ కార్యాలం ఎదట ధర్నా నిర్వహించి అనంతరం కలిసి వినతి ప్రతాన్ని అందజేశారుఈ సందర్భంగ వారుమాట్లాడుతూ, ఓసీ ఏర్పాటు విషయంలో సింగరేణి అధికారులు పొంతనలేని సమాధనం చెబుతు ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆరోపించారు. ముందుగా తిలక్‌నగర్ పంచాయతీ పరిధిలోకి ఓసి ప్రభావం ఉండదని తెలిపిన అదికారులు నేడు మాకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా పర్యేనిర్వహిస్తు రెడ్ మార్క్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో తాము తీవ్ర భయందోళనకు గురైతున్నట్లు తెలిపారు. మా ప్రాంతాన్ని సైతం నిర్వాసిత ప్రాంతగ గుర్తించి తమను సురక్షిత ప్రాంతానికి తరలించి అన్ని నదుపాయలు కలిపించాలన్నారుమాకు తగు నాయ్యం చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ మేరకు స్పందించిన తహల్ధార్ సమస్యపై చర్చించి తగు నాయ్యం చేసేందుకు కృషి చేస్తామని హమి ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో నిర్వాసితులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం : కోరం



ఇల్లందు,అర్బన్ అక్టోబర్03, (ప్రభాతవార్త):
గడపగడపకు కాంగ్రెస్ రెండో విడత ప్రచార కార్యాక్రమంలో భాగంగ భధ్రాద్రికొత్తగూడెం జిల్లా జెడ్పి చైర్మన్ కోరం కనకయ్య వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజలకు అందిచే సంక్షేమ పథకాలను వివరించారు. మంగళవారం మండలంలోని బాలాజీనగర్ పంచాయతీలో ప్రతి ఇంటికి వెళ్ళి పాలక బిజేపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల పాలనతీరు. వైఫల్యాను వారికి వివరించారు. గడిచిన తొమ్మిదేళ్ళ కాలంలో బిఆర్ఎస్, బిజేపిలు ప్రజలకు చేసిన నష్టం ఏమిటో తెలుపుతు, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏలాంటి సంక్షమే పథకాలను అందజేస్తారో తెలిపారు. ఇప్పటి వరకు పేదలకు డబ్బుల్ బెడ్‌రూమ్ఇవ్వలేదని, రైతులకు రూణమఫీ చేయలేదన్నారు. కేవలం వారి కుటుంబ సంక్షేమ కోసమే తెలంగాణ రాష్ట్రన్ని సాధించుకున్నట్లు ఆరోపించారు. వీరిదోపిడి నుంచి తెలంగాణను, తెలంగాణ ప్రజలను రక్షించుకునేందుకు ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు.

## రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు

కామేపల్లి, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ పరిధిలో సర్పంచ్ జాటోత్ జ్యాయ్ లూసీ ఆధ్వర్యంలో రోడ్డు సైడ్ పిచ్చి మొక్కలను మంగళవారం జేసీబీ ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా ఏవెన్యూ మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించారు. పాయలబజారు నందు పైపులైన్‌కు కూడా మరమ్మత్తు పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి. రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# పలు పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మెచ్చా

## గజ మాలతో స్వాగతం పలికిన మహిళలు

*దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం మండలంలో



పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా తొట్టిపంపు, గున్నేపల్లి, మొద్దులగూడెం, వడ్లగూడెం, ఆల్లిపల్లి, రంగువారిగూడెం, మారప్పగూడెం, మల్కారం, రాచూరిపల్లి, పెద్దగొల్లగూడెం, దమ్మపేట,



ముష్టిబండ గ్రామాల్లో దాదాపు రూ.4కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అదే విధంగా రూ.14లక్షలతో నిర్మించిన పల్లె దావాఖానాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఐటిడిఎ ద్వారా మండలంలో రూ.9.06కోట్లతో నిర్మించనున్న ఆర్అండ్బి రోడ్లకు శంకుస్థాపన చేశారు. వీటిలో మల్లారం రోడ్డుకు రూ.80లక్షలు, చిల్లగుంపు నుండి లింగిరెడ్డిపల్లికి రూ.2.50కోట్లతో, గుత్తవారిగూడెం నుండి గంగులగూడెంకు రూ.1.76కోట్లతో, మందలపల్లి నుండి సబ్ స్టేషన్‌కు రూ.1.60కోట్లతో, మందలపల్లి నుండి గాంధీనగర్‌కు రూ.1.60కోట్లతో పనులు జరగనున్నాయి. కాగా గ్రామాల్లో ఎమ్మెల్యే మహిళలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షాలు కురిపించారు. గజ మాలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతీ ఒక్కరికి ఆత్మీయంగా పలకరిస్తూ మండలంలో పర్యటించారు. మొద్దులగూడెం గ్రామంలో దివంగత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు



వేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, దొడ్డాకుల రాజేశ్వరావు, దొడ్డ రమేష్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, దారా యుగంధర్, అబ్దుల్‌జిన్నా, యార్లగడ్డ బాబు, చిట్టిబాబు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## 5శాతం ఐఆర్ ప్రకటనపై ఉద్యోగుల అసహనం

*కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయులకు 5శాతం ఐఆర్‌ను ప్రకటించడం పట్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పీఆర్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు మంగళవారం మాట్లాడుతూ 15శాతం ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 3డీఏలను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, మురళీధర్‌రెడ్డి, నాగిరెడ్డి, కోటేశ్వరరావు, కెవి రమణ, సుధాకర్‌రెడ్డి, పాలు జ్యోతి, మాలిక, జయ, సునీత, వసంత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## జోగ్గూడెం పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

*కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

జోగ్గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి మంగళవారం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టారు.సబ్‌జెక్టుల వారీగా సామర్థ్యాలను, నైపుణ్యాలను పరిశీలించారు .ఈ కార్యక్రమంలోజి.విద్యాసాగర్, ఉపాధ్యాయులు సీహెచ్ నాగయ్య, సెక్రటరీ ధరావత్ రమేష్ పాల్గొన్నారు.

## మిర్చి పంటలో తెగులపై క్షేత్రస్థాయిలో అవగాహన

*కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

జాస్తిపల్లి రెవిన్యూ గ్రామంలో దేవెండ్ల సీతారాములు మిర్చి తోటను మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి మంగళవారం సందర్శించి రైతులకు మిర్చి పంటలో తెగులు,యాజమాన్య పద్ధతులపై పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రస్తుతం మిరప పంట పెరుగుదల దశ నుంచి పూత పూసే దశలో ఉంది.మిర్చిలో (క్రింది ముడత) ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు ముదురుల్ల నల్లి తెల్ల ఆకు పచ్చ రంగులోకి మారి క్రిందికి ముడుచుకొని ఆకులు గడసబారి ఆకుల కాడలు పొడవుగా సాగి పెళుసుగా మారి చివరికి రాలిపోతాయి.ఒకవేళ గమనించినట్లయితే నివారణకు స్పైరోమెసిపెన్ 1మిల్లి లీటరు లేదా ఇథియాన్ (50శాతం ఇసి) 3మిల్లి లీటరు లేదా 2.5 మిల్లి లీటరు లేదా క్లోర్ఫెనపైర్ 2మిల్లి లీటరు లేదా పెనాజాక్విన్ 2మిల్లి లీటరు లేదా ప్రోపార్గెర్గె డైపెన్ థయురాన్ 1.5గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, మిరపలో వేరుకుళ్ళు / ఎండు తెగులు సోకిన మొక్కలు వడలిపోయి, ఎండిపోయి, పూత, పిందె ట్లయితే నివారణకు కాపర్ ఆక్సీ క్లో ఆకులు, రాలిపోతాయి.గమనించినట్లయితే రైడ్ 3 గ్రాము లీటరు నీటికి కలిసి పూర్తిగా తడపాలని, 90కిలోల పశువుల ఎరువు, 10కిలోల వేపపిండి, 2కిలోల ట్రైకోడెర్మా విరిడి కలిపి వృద్ధి చేసుకొని మిరప సాళ్ళలో వేసుకోవాలని, మిరపలో జెమిని వైరస్ (ఆకుముడత బొబ్బ రోగం) తెల్లల్ల దోమ ద్వారా సోకుతుంది.ఆశించిన మొక్కలు చిన్నవిగా మారి పైకి ముడుచుకొని పడవ ఆకారంలో ఉండి, ఆకుల ఈనెలు ఆకుపచ్చ గాను, ఈ నెల మధ్య లేత ఆకుపచ్చ లేదా పసుపు పచ్చరంగు కలిగి కణుపుల మధ్య దూరం తగ్గి ఆకుల మీద బొబ్బెరులుగా ఏర్పడటం వల్ల దోమ నివారణకు వేప గింజలైనట్లయితే, తెల్ల ముడుచుకుంటాయి. గమనించినట్లయితే కషాయం 5శాతం ఇసి) + ఫెన్‌ప్రోపాత్రిన్ (15శాతం ఇసీ) 1మిల్లి లీటరు లేదా పెన్ ప్రోపాత్రిన్ (30శాతం ఇసి) 0.34మిల్లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, అదే విధంగా పొలంలో గ్రీజు పూసినల్ల దోమ ఉద్ధృతి తెలుసుకొని కొంత మేర వరకు పసుపు రంగు అట్టట్టలను ఉంచి తెల్లజ్జ, జొన్న లేదా మొక్కజొన్నను రక్షణ తగ్గించవచ్చును.పొలం చుట్టూ 2-3 వరుసల సజ్జ పంటలుగా వేసుకోవాలని, వైరస్ సోకిన మొక్కలను పీకీ కాల్చి వేయాలన్నారు.

## పేటలో ఎస్‌కెఎం ఆధ్వర్యంలో బ్లాక్ డే




*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

లిఖింపూర్ ఖేరీ దుర్ఘటనపై నిరశిస్తూ మండల కేంద్రం అశ్వారావుపేటలో మంగళవారం ఎస్‌కెఎం ఆధ్వర్యంలో బ్లాక్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బ్లాక్‌డే సందర్భంగా జరిగిన నిరసన సభలో నాయకులు మాట్లాడుతూ 2021 అక్టోబర్ 4న ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో లిఖింపూర్‌ఖేరీ జిల్లా బాన్సుప్పర్ గ్రామంలో ధర్నా చేస్తున్న రైతులపై కారు నడిపి రైతులు, ఒక విలేఖరి మరణానికి కారణమైన మిశ్రాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌కెఎం మండల నూతన కమిటీని 12మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, కొక్కెరపాటి పుల్లయ్య, సయ్యద్ సలీమ్, బి చిరంజీవి, బుచ్చిరాజు, లక్ష్మి, నారాయణ, జగన్నాథం, వీరభద్రం, అర్జున్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యాహ్నభోజన కార్మికుల భిక్షాటన

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*



నిరవధిక సమ్మెలో భాగంగా మద్యాహ్నభోజన కార్మికులు మంగళవారం పట్టణంలో భిక్షాటన చేస్తూ తమ నిరసనన తెలియజేశారు. సిఐటియు అనుబంధ మద్యాహ్నభోజన కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టి 6వ రోజుకు చేరిన నేపథ్యంలో తాము ఈ విధంగా తమ నిరసనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు అనబంధ కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ గత 23ఏళ్ళుగా విద్యార్థులకు భోజనాలు వండిపెడుతున్న మాకు గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలని, బిల్లులు ప్రతీనెల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ న్యాయమైన కొర్కెలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మద్యాహ్నభోజన కార్మికులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

మండలంలోని వినాయకపురం 33/11 కెవి మరమ్మత్తుల నేపథ్యంలో ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నేడు అనగా బుధవారం నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. వినాయకపురం 33/11కెవి సబ్ స్టేషన్‌కు వచ్చు 33 కెవి వినాయకపురం ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కావున వినాయకపురం, నారాయణపురం, గంగారం సబ్ స్టేషన్‌ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.




## ఎస్‌కెఎం మండల కమిటీ నిరసన



*దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కెఎం) దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి వీడనాడాలని అన్నారు. గత రెండేళ్ళుగా రైతుల పక్షాన అనేక పోరాటాలు చేస్తుందే కేంద్రం ఎటువంటి సిద్ధశుద్ధి చూపడం లేదన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో సిఎం కెసిఆర్ రైతులకు ఇస్తానన్న రుణమాఫీ ఆచరణకు రాలేదని అన్నారు. రైతులే ఈ పాలకులకు రానున్న రోజుల్లో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, మోరంపూడి శ్రీనివాసరావు, ఊకే అప్పారావు, తంగెళ్ళమూడి శివకృష్ణ, బెజవాడ రము, జాన్‌బీ, రాధిక, సత్యవతి, వీరలక్ష్మి, కేశవరావు, అప్పారావు, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో అభయహస్తం కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాగమణి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇద్దాం, హస్తం గుర్తుకే ఓటేద్దాం అని ప్రచారం జరిపారు. గడప డడపకు వెళ్ళి అభయహస్తం గ్యారెంట్ కార్డులు పంచుతూ కార్యకర్తల వద్ద వినతులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, ఎస్‌కె బాబా, కొప్పుల శ్రీను, ఉప్పల రాజశేఖర్, ముష్టిన శిరీష, రాంబాబు, సత్తిబాబు, సోమయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసున్న నేత మెచ్చా

*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*



ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ మంచి మనసున్న నేత మన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బచ్చువారిగూడెం పంచాయతీలో బోర్లు వేస్తున్న ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. బోర్లు ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే మెచ్చాకు రుణపడి ఉంటామని గ్రామస్థులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మహేశ్వరావు, ఆసి లక్ష్మణరావు, కబ్బడి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి....





కారేపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యవసనాల భారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయని క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్, ఎమ్మార్వో కుమార్‌లు పేర్కొన్నారు. మంగళవారం 27 పంచాయితీల క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామాగ్రిని సర్పంచులు, కార్యదర్శులకు పంపిణీ చేశారు. మండలానికి సుమారు రూ. 7లక్షలకు పైగా వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడా సామాగ్రిని అందజేశారు. తొలి విడతగా 27ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామాగ్రిని ప్రభుత్వం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎస్సై రామారావు మాట్లాడుతూ.... క్రీడా సామాగ్రిని యువకులు సద్వినియోగం చేసుకోవడంతో పాటు పర్యవేక్షణ బాధ్యతను సక్రమంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చెరుకుమల శ్రీనివాస రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, చైర్మన్ అడ్డగోడు ఐలయ్య, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు దారావత్ పాండ్యానాయక్, భాగం రూప, నాగేశ్వరరావు, ఎండి అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిభకు నిదర్శనం క్రీడలు

విద్యార్థులు విద్యతో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభను భాహ్య ప్రపంచానికి తెలిపే క్రమంలో క్రీడలు దోహదం చేస్తాయని ఎస్సై పి రామారావు మంగళవారం పేర్కొన్నారు. సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థినీలకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ ఈ క్రీడా సామాగ్రిని ఎన్ఆర్ఐ దుర్గా రాజ్‌కుమార్ యుఎస్ఏ వారి సహకారంతో గురుకుల పాఠశాల విద్యార్థులకు అందజేసినట్లు ఎస్సై తెలిపారు. క్రీడా సామాగ్రిని అందజేయటంలో కీలకపాత్ర పోషించిన ఎస్సై రామారావుకి పలువురు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరలు పాల్గొన్నారు.




## ఈ పంచాయతీ టెక్నికల్ సిబ్బంది సమ్మె

### జిల్లావ్యాప్తంగా ఆగిపోయిన పంచాయతీ పనులు



వైరా,అక్టోబర్03,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఈ పంచాయతీ టెక్నికల్ విగ్ సిబ్బంది వారి సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన సమ్మె 7 రోజుకు చేరింది. ఖమ్మం జిల్లావ్యాప్తంగా 77 మంది కంప్యూటర్ ఆపరేటర్లు విదులను బహిష్కరించి సమ్మె చేస్తున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పనులు ఎక్కడెక్కడే నిలిచిపోయింది. కంప్యూటర్ ఆపరేటర్లు సమ్మె చేయడంతో పంచాయతీ అభివృద్ధి పనులు కొనసాగకుండా ఆగిపోయాయి. పేస్కేల్ అమలుపరిచి ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని, ఆరోగ్యభీమా కల్పించి ఆరోగ్య భద్రతను కల్పించాలని, ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబంలో ఒకరికి కారుణ్య ఉద్యోగాలు కల్పించి కుటుంబాలను ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు కల్పించే అన్ని వసతులు, సహకారాలను కంప్యూటర్ ఆపరేటర్లకు వర్తింపజయాలని డిమాండ్లతో వారు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ విన్ జిల్లా అధ్యక్షులు గుర్రం చెన్నారావు మాట్లాడుతూ ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించి కుటుంబాలను ఆదుకొని అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ సమ్మెలో జిల్లా ఉపాధ్యక్షులు సరిత, క్రాంతి జిల్లా ప్రధాన కార్యదర్శి గేరా తిరుపతిరావు, కోశాధికారి రామారావు, అనూష, సహకార దర్శి జి.రజిని, జి.శ్రీలత, జి.నరేష్, ప్రచార కార్యదర్శి ఏ.రాజేశ్వరి, జి.రంజిత్, సురేందర్‌తో పాటు పలువురు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి: సమత



వైరా,అక్టోబర్03,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలని, అభివృద్ధి పనులు అధికారుల పర్యవేక్షణలో జరగాలని మాజీ ఎంపిపి, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు సమత డిమాండ్ చేశారు. మంగళవారం వైరా బోడేపూడి భవన్‌లో జరిగిన సుందరయ్యనగర్ సిపిఎం శాఖ సభ్యుల సమావేశంలో సమత మాట్లాడుతూ పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవడంతో విష జ్వరాలు పెరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. అభివృద్ధి పనులు అధికారుల పర్యవేక్షణలోజరగకపోవడంతో నాణ్యత ప్రమాణాలు లేకుండా పోతున్నాయని, ఒక్క ప్రాంతంలో మంజూరైన పనులు అక్కడ కాకుండా అధికార పార్టీ నాయకులు ఒత్తిడి మేరకు ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. మరోవైపు వీధి కుక్కలు పెరిగి రోడ్లపై ప్రజలు నడిచే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సుందరయ్యనగర్ శాఖ కార్యదర్శులు మందడపు రామారావు, తోట కృష్ణవేణి, మల్లెంపాటి ప్రసాద్, నారికొండ అమరేంద్ర, రుద్రాక్షల నర్సింహాచారి, నారాయణరెడ్డి, మాదినేని రజిని, వేదగిరి కళావతి, కంసాని మల్లిక, తోట పద్మావతి, ఆదిలక్ష్మి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోద్‌కు నివాళి అర్పించిన మదన్‌లాల్



వైరా,అక్టోబర్03,ప్రభాతవార్త: వైరా మున్సిపాటీ పరిధిలో 1వ వార్డులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రమోద్ మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ బిసి కాలనీకి వెళ్లి ప్రమోద్ భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రమోద్ కుటుంబ సభ్యులను మదన్‌లాల్ పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మరికంటి శివ, పాముల వెంకటేశ్వర్లు, అప్పం సురేష్, పుప్పాల అనంతరామయ్య, సరిపూడి కోటేశ్వరరావు, మూల దుర్గాప్రసాద్, ఆదూరి ప్రేమ్‌కుమార్, బత్తుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడా సామాగ్రి పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

కొణిజర్ల,అక్టోబర్03,ప్రభాతవార్త: కొణిజర్ల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రాంగణం నందు బుధవారం మధ్యాహ్నం 2గంటలకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామాగ్రిని అందజేయుటకు ఎమ్మెల్యే రాములునాయక్ హాజరవుతున్నాయని, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉప సరనపంచ్‌లు, సొసైటీ డైరెక్టర్‌లు, ఎంపిటిసి, జెడ్పిటిసి సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని స్థానిక కొణిజర్ల ఎంపిడివో మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## ఎంసెట్ తరగతులు రెగ్యులర్‌గా నిర్వహించాలి



కారేపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త : విద్యార్థులకు రెగ్యులర్‌గా ఎంసెట్ తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కె రవిబాబు మంగళవారం పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి యందు ఆకస్మికంగా పరిశీలించారు. కళాశాల రికార్డులను, స్టాఫ్ హాజరు రిజిస్ట్రర్లను, విద్యార్థుల హాజరు రిజిస్ట్రర్‌లను తనిఖీ చేశారు. ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధనకై స్టడీ అవర్స్‌ను నిర్వహించడంతో పాటు ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేయాలని సూచించారు. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించాలని . ప్రతిరోజు కళాశాలకు విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారంగా రాగి జావ



కారేపల్లి, ప్రభాతవార్త : నానునగర్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు అల్పాహారంగా రాగి జావ అందించారు. సర్పంచ్ మాలోత్ రాంజీనాయక్, ఎస్ఎంసీ చైర్ పర్సన్ భూక్యా దేవీలు ప్రధానోపాధ్యాయులు కేళోత్ రాములు రాగి జావను అందించారు. విద్యార్థులకు రాగిజావ అందించడానికి కృషి చేసిన మండల విద్యాధికారి జయరాజుకు, ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ నామ నాయక్‌కు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు డి వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది మాళోత్ థావూరియా, మధ్యాహ్నం భోజన వర్కర్ గుగులోతు ద్వాలి పాల్గొన్నారు.

## గుబ్బ తెగులు సోకి రైతుల గుండెల్లో గుబులు



కారేపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త : కోటి ఆశలతో సాగు చేసిన ఎర్రబంగారానికి ఆదిలోనే తెగుళ్ళ ఘాటు తగిలింది. జిల్లాలో గతేడాదికన్నా రెట్టింపు విస్తీర్ణంలో సాగవుతున్న మిర్చి పంటకు ఆకుముడత మొజాయిక్ వైరస్ (గుబ్బరోగం) సోకి అన్నదాతను అతలాకుతలం చేస్తోంది. ఊరిస్తున్న ధరలతో ఎన్నడూ ఈ పంట జోలికి వెళ్ళని రైతులు కౌలుకు తీసుకొని మరీ ఈసారి సాగుకు దిగారు. మండలంలో ఇప్పటికే సుమారు 20వేల ఎకరాల్లో ఎర్ర బంగారం సాగైనట్లు అధికారలు అంచనా వేస్తున్నారు. బోర్లు, బావుల కింద ఆరుతడి పంటగా జూన్ మొదటి వారంలోనే మార్చి నారు పోసి జూలై నుంచి నాట్లు మొదలు పెట్టారు. ఈ కాలంలో తోటలు వేసిన పైర్లపై ప్రస్తుతం ఆకుముడత మొజాయిక్ వైరస్ తెగులు ఉధృతమైంది. దీనిని స్థానికంగా రైతులు గుబ్బరోగం అని పిలుచుకుంటున్నారు. పక్షం రోజుల క్రితం అక్కడక్కడా తోటల్లో కనిపించిన వైరస్ అంతటా వ్యాపిస్తుంది. ఈ తెగులు సోకిన మొక్క ఆకులన్నీ ముడుచుకుపోయి ఎదుగుదల పూర్తిగా మందగిస్తుంది. ఈ నేపథ్యంలో మండలంలో ఇప్పటికే ఈ తెగులు నివారణకు 4,5సార్లు మందులు పిచికారి చేసినా అదుపులోకి రాక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తెగులు సోకిన మొక్కలకు తోట నుంచి తొలగిస్తున్నారు. ఎకరాకు ఒకసారికే రూ. 2వేల నుంచి రూ. 2,500ల దాకా ఖర్చు చేశామని మండలంలోని రాంపురంతండా రైతులు తెలిపారు. ఇప్పటికే రూ. వేలల్లో ఖర్చు చేశామని, ఆదిలోనే వైరస్ తెగులు సోకి పైరు ఎదుగు, బొదుగు లేకుండా నిలిచిందని ఆందోళన చెందుతున్నారు. శాస్త్రవేత్తలు తోటలు పరిశీలించి నివారణకు సూచనలు చేయానలి రైతులు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీకే మా ఓటు
## చెన్నూరు ఎస్సీ మాలలు, బేడ బుడగ జంగాలు తీర్మానం

**కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సీ మాలలు, బేడ, బుడగ జంగాలు మొత్తం కలిపి 150 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీకే మేము ఓటు వేస్తామని తీర్మానం చేశారు. అనంతరం ఆ 150 కుటుంబాల వారు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో రాష్ట్రంలో నలుమూలల ఎక్కడ చూద్దామన్నా అభివృద్ధి సంక్షేమ పథకాలే దర్శనమిస్తున్నాయన్నారు. అందులో భాగంగా చెన్నూరు గ్రామంలో ఎన్నడూ లేని అభివృద్ధి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర చొరవతో గ్రామ సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ, సొసైటి



అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో ఇంత అభివృద్ధి జరిగిందని, వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అందు కోసమే మా 150 కుటుంబాలు కేవలం ఏ పార్టీ నాయకులు మా గ్రామానికి వచ్చి మమ్మల్ని ఓటు వేయమని అడిగితే నేరుగా వారికి మేము చెప్పే సమాధానమేమిటంటే మా ఓటు బీఆర్ఎస్ పార్టీకే వేస్తామని బల్ల గుద్దినట్లు చెబుతామని స్పష్టం చేశారు. అనంతరం అన్ని కుటుంబాల వారు కలిపి తీర్మానం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జినుగు



శ్రీనివాసరావు, గ్రామ పంచాయితీ మహిళా ఉపాధ్యక్షురాలు చిరసాని రాధమ్మ, జినుగు దాసు, గంతోటి వెంకటేశ్వరరావు, చిరసాని జయరాజు, జినుగు ముత్తారావు, జినుగు నారాయణ, పప్పుల జమలయ్య, పప్పుల వెంకటి, పప్పుల భిక్షాలు, గంతోటి ఆదినారాయణ, గంతోటి ఇశ్రాయేలు, గంతోటి నరేంద్ర, జక్కుల జమలయ్య, జూపూడి నాగేశ్వరరావు, విడిగొండ వెంకటేశ్వరరావు, ఎస్సీ కుటుంబాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : సండ్ర

**ఆదివాసీకు పోడు పట్టాలిచ్చిన కేసీఆర్**

**సత్తుపల్లి, ప్రభాతవార్త:**

మహాత్మాగాంధీ గ్రామ స్వరజ్యాన్ని స్థాపించాలనే కళలు సహకారం చేయాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మారు మూల గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కోట్లాది రూపాయల నిధులతో ఆయా పనులకు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. చెంది సత్తుపల్లి మండలంలో మంగళవారం పలు గ్రామాలలో రూ. 22 కోట్ల 14 లక్షల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం కాకర్లపల్లి, యాతాలకుంట గ్రామాలలో ఉప సర్పంచ్ వై. పెద్ది రాజు, డిసిసిబి డైరెక్టర్ మోదుగు పుల్లారావుల అధ్యక్షతన జరిగిన సభలలో ఎమ్మెల్యే సండ్ర పై విధంగా అన్నారు. మండలంలో కాకర్లపల్లి పంచాయతీలో ఐదేళ్లకాలంలో రూ. 11 కోట్ల నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేశామని, అన్ని పంచాయతీలకన్నా, ఈ పంచాయతీలలోనే ఎక్కువ నిధులు ఇచ్చామని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 70 వేల మంది దళిత కుటుంబాలవారు ఉన్నారని, ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇస్తామని ఆయన అన్నారు. దళిత బంధు పథకాల వంటి తరహా



పథకాలను సిఎం ప్రవేశ పెట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, ఉదాహరణకు మొదట ఎస్సీ కులాలకే కళ్యాణ లక్ష్మీ పథకం ఇచ్చారని, క్రమేపి ఇది ఎస్టీ, బీసీ, ఓసీ కులాలకు మరియు ముస్లీంలకు షాదీ ముభారక్ పేరుతో అందరికీ వర్తింపజేస్తున్నారని సండ్ర అన్నారు. అలాగే అన్ని కులాలకు ఇటువంటి బంధు పథకాలు వచ్చే విధంగా సీఎం కృషి చేస్తున్నారని అన్నారు.

గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన వారు ఐదేళ్లకు ఒకసారి గ్రామాలకు వచ్చే వారని, తాను 15 ఏళ్ల నుండి గెలుస్తూ మీ మధ్యనే మీలో ఒకరిగా ఉంటూ మీ సమస్యలు పరిష్కరిస్తున్నానని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినా, రెండవ విడత డీడీలు కట్టిన యాదవులకు గొర్రెల యూనిట్లు ఇస్తామని అన్నారు. మండలంలో రేగళ్లపాడు, బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, గిరిజన గ్రామాలలో ఎక్కువ ఆదివాసీలకే పోడు పట్టాలు ఇచ్చి భూ హక్కులు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. యాతాల కుంట, బుగ్గపాడు గ్రామాల మధ్య బ్రిడ్జి మంజూరైందని, టెండర్ కూడా పూర్తయిందని త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పిస్తామని ఎమ్మెల్యే సండ్ర హామీ ఇచ్చారు. ఏ జెన్సీ గ్రామాలైనప్పటికీ గిరిజన, గిరనేతరుల మధ్య ఏ విధమైన విభేదాలు లేకుండా అన్నదమ్ముల్లా కలిసి మెలసి ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తయితే తొలిసారిగా గోదావరి జలాలు యాతాల కుంటకే వస్తాయని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరారవు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఏసిపి బోజ్జా రామానుజం, ఎంపిడిఓ జయరామ్, పంచాయతీ రాజు ఏఇ వెంకటేశ్వరరావు, కాకర్లపల్లి , కిష్టారం సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరాం ప్రసాద్,, మామిళ్లపల్లి కృష్ణయ్య,మాజీ ఆత్మ చైర్మన్ ఎస్.హరికృష్ణారడ్డి, సర్పంచ్‌లు కంచర్ల రమాదేవి, నాగేశ్వరరావు, కారం జయేంధర్‌రావు, పూసి చిలకమ్మ తాటి మెహన్‌రావు, జక్కుల ప్రభాకర్, బిఆర్ఎస్ మండల పారీన యూత్ అద్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, వల్లభనేని పవణ్, గోపాల్‌రెడ్డి, కంభంపాటి రాంబాబు, సురేంద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**రూ. 22 కోట్ల 14 లక్షల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**సత్తుపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలంలోని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. ఓ వైపు జోరు వర్షం కురుస్తున్నప్పటికీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, కార్యర్తలు, ప్రజలు డప్పు వాయిధ్యాలతో, మహిళలు కోలాట నృత్యాలతో బాణా సంచా కాలుస్తూ మంగళవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఘన స్వాగతం పలికారు. మండలంలోని వివిధ గ్రామాలలో రూ. 22 .14 కోట్ల విలువైన బీటి రోడ్లు, సీసీ రోడ్లు, ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్స్, పశు వైద్యశాల, అంగన్‌వాడీ, గ్రావెల్ రోడ్డు, సీసీ రోడ్లు తదితర ఈ దిగువతెలిపిన గ్రామాలలో పర్యటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా మండలంలో కాకర్లపల్లి గ్రామం నుండి ప్రారంభమైన పర్యటన

రుద్రాక్షిపల్లి, బుగ్గపాడు, రేగళ్ల పాడు, యాతాలకుంట, నారాయణపురం గ్రామాల మీదుగా

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



రేజర్ల గ్రామం పర్యటన జరిగింది. ఈ పర్యటనలో ముందుగా కాకర్లపల్లిలో రూ. 9 కోట్ల విలువైన బీటి రోడ్లు, సీసీరోడ్లు, కమ్యూనిటీహాల్స్, రైతు వేధిక, ప్రాథమిక పాఠశాల, రుద్రాక్షిపల్లిలో రూ. 45 లతో సీసి రోడ్డు, బుగ్గపాడులో రూ. 5 కోట్ల 47 లక్షలతో బిటి రోడ్లు, సీసీ రోడ్లు, ఎస్సీ, ఎస్టీ, కమ్యూనిటీ హాల్లు, అంగన్‌వాడీ భవనం, పశువైద్య శాల, బ్రిడ్జి, రేగళ్లపాడులో రూ. 60 లక్షలతో ఎస్సి కమ్యూనిటీ హాలు, సీసీ రోడ్లు, యాతాల కుంటలో రూ. 90 లక్షలతో సీసి రోడ్లు, గ్రావెల్ రోడ్లు, నారాయణపురంలో రూ. 4 కోట్ల 27 లక్షలతో సీసీ రోడ్లు, బీటి రోడ్లు, గ్రావెల్ రోడ్లు, రేజర్లలో రూ. 1 కోటి 45 లక్షలతో సింగరేణి కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లుకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పై గ్రామాలలో పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే సండ్రకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు కంచర్ల రమాదేవి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ వై. పెద్ది రాజు, పూసి చిలకమ్మ, కారం జయేందర్‌రావు, వి. విజయ్, తాటి మోహన్‌రావు, దేశిరెడ్డి రంగారెడ్డి, జక్కుల ప్రభాకర్‌రావు, సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరాం ప్రసాద్, మామిళ్ల పల్లి కృష్ణయ్య, మందపాటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎస్. హరికృష్ణారెడ్డి, దాసరి శ్రీధర్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, సురేందర్‌రెడ్డి,



కంభంపాటి రాంబాబులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరారవు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఏసిపి బోజ్జా రామానుజం, ఎంపిడిఓ జయరామ్, పంచాయతీ రాజు ఏఇ వెంకటేశ్వరరావు, కాకర్లపల్లి , కిష్టారం సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరాం ప్రసాద్,, మామిళ్లపల్లి కృష్ణయ్య,మాజీ ఆత్మ చైర్మన్ ఎస్.హరికృష్ణారడ్డి, బిఆర్ఎస్ మండల పారీన యూత్ అద్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, వల్లభనేని పవణ్, పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి బాల బాలికల ఎంపికలు



**కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి బాలబాలికల ఎంపికలలో 150 మంది బాలికలు పాల్గొని ఉత్కంఠభరితంగా హోరాహోరీగా తలపడి, మంచి క్రీడా నైపుణ్యం కనబరిచిన క్రీడాకారులని 15 మందిని ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు జరుగు రాష్ట్ర స్థాయి పోటీల వనపర్తి నందు జరుగు వాటికి ఖమ్మం జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ పోటీలను ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ సారథ్యంలో ఖమ్మం జిల్లా ఖో ఖో సెలక్షన్ ట్రయల్స్ ఇంఛార్జి కె. నరసింహమూర్తి పిడి జట్పిహెచ్ఎస్ కూసుమంచి సెలెక్షన్స్ కమిటి మెంబర్లు బి. కృష్ణ, ఎన్. సత్యనారాయణరెడ్డి, ఎస్. రామారావు, ఎస్. ప్రసాద్, పవన్‌కుమార్, రమాదేవి, కవిత, విజయకుమారి క్రీడాకారులను అభినందించారు. విజీఎఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

## మధ్యంతర భృతి 20 శాతానికి పెంచాలి



**తల్లాడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యంతర భృతి 5 శాతం నుండి 20 శాతంకు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అన్నారుగూడెం జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలుచేయకుండా ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని సంఘం నాయకులు మాదినేని నరసింహారావు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జి. సరోజిని, పులి వెంకటేశ్వర్లు, రెడ్డి, కుమారి పాల్గొన్నారు.

# రైతుల అవసరాలను బట్టి సీఈవో అక్రమ వసూళ్లు

## మీ సేవా కేంద్రాలు టూ సొసైటీ కేంద్రంగా అక్రమ వసూళ్ళు- కలెక్టర్ స్పందించాలని రైతుల వేడుకోలు

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహార్ధశ కల్పించి సొసైటీ రైతులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించేందుకు రూ. కోట్ల నిదులు ఇచ్చి వారికి పంట రుణాలు సబ్సిడీ ఎరువులు, సబ్సిడీ విత్తనాలు అందించేందుకు పూర్తి సహకారాలు సొసైటీ సీఈవోలకు అధికారులు ఇస్తే తిరుమలాయపాలెం సీఈవో ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు అవసరం ఉన్న ఎరువులు అందించడంలో సీఈవో జాప్యం చేస్తున్నారని, రైతులకు ప్రస్తుత సమయంలో యూరియా ఎంతో అవసరం. అలాంటి యూరియాని అవసరం ఉన్న చోట కాకుండా వేరే చోటదిగుమతి చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని ప్రధాన ఆరోపణ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించిన రైతు రుణమాఫీలో రైతుల వద్ద నుంచి రుణమాఫీ



అందించాలంటే అదనంగా డబ్బులు చెల్లించాలని, వసూలు చేస్తున్నటు సమాచారం. రైతులకు అవసరం ఉన్న పంట రుణానికి అప్పు కోరినందుకు రైతుల భూములు తనక పెట్టుకొని నిర్దేశిత మీ సేవ కేంద్రాల వద్దకు వెళ్ళి స్లాబ్ బుక్ చేసుకోవాలని, అక్కడ మీ సేవ నిర్వహించే యజమాని రూ. 50లు అయ్యే ఖర్చును రూ. 500ల నుంచి రూ. 1000ల వరకు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఆ తర్వాత సీఈవో ఆఫీస్ ఖర్చు నిమిత్తం రూ. 500లు తహాశీల్దార్ కార్యాలయంలో రూ. 500లు వసూలు చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనికన్నా ప్రైవేట్ వ్యక్తుల దగ్గర ఫైనాన్స్ వడ్డీకి తీసుకొని వ్యవసాయం చేసుకోవాల్సి వస్తుందని రైతలు లబోదిబో మంటున్నారు. ప్రభుత్వం రైతులను రాజును చేయడం కొరకు రూ. వేల కోట్లు ఖర్చు చేస్తుంటే సొసైటీ అదికారుల వల్ల రైతులు అప్పుల పాలవుతన్నారు. తిరుమలాయపాలెం సీఈవో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లా డుతూ... రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నా రని రైతులు ఆరోపిస్తున్నారు. సీఈవో ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ వెంటనే స్పందించి సీఈవో ఆగడాలను సంబంధిత మీ సేవ కేంద్రాలు నిర్వహించే వారిపై జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.

# తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్న పొంగులేటిని ప్రజలు క్షమించరు : బ్రహ్మయ్య

**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ప్రజల మనిషని, ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి పై తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తున్న కాంగ్రేస్ నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రజలు క్షమించరని, పరిగెత్తించి కొడతారని నేలకొండపలి ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య హెచ్చరించారు. జిల్లా రాజకీయాలను బ్రష్టుపట్టించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయాలలో డబ్బు ప్రభావానికి కారకుడైనాడని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపలి ్ల లోని ఎమ్మెల్యే కాంపు కార్యాలయం నందు స్దానిక విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ నేలకొండపలి ్లలో జరిగిన కాంగ్రేస్

కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి పై పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచితంగా వ్యాఖ్యానాలు చేయడంను ఆయన తీవ్రంగా ఖండించారు. అక్రమ కాంట్రాక్టులతో వేల కోట్లు సంపాదించిన వ్యక్తి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని ఆయన అన్నారు. ఎప్పటి నుంచో ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి కాంట్రాక్టు వృత్తిలో ఉన్నారని ఆయన అన్నారు. గతంలో వైఎస్సార్ జగన్ పార్టీలో ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి వేల కోట్లు అక్రమంగా సంపాదించి



ప్రజలను మభ్య పెడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలతో మమేకమై, నిరంతరం ప్రజల కోసం పని చేసే గొప్ప ప్రజా నాయకుడు కందాళ ఉపేందరరెడ్డి అని ఆయన చెప్పారు. ఇప్పటికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్కడి నుంచి పోటీ చేస్తాడో తెలియక పిచ్చిపట్టి మాట్లాడుతున్నాడని ఆయన అన్నారు. గత ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్దులను ఓడించిన చరిత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డిదని, అందుకే, ముఖ్యమంత్రి కేసిఆర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రక్కన పెట్టారని ఆయన అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి దగ్గర డబ్బుల కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఉంటారని, కానీ, ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి దగ్గర కేవలం పేద, సామాన్య ప్రజలు మాత్రమే ఉంటారని ఆయన చెప్పారు. పేద ప్రజల గుండెలలో దేవుడుగా కందాళ ఉపేందరరెడ్డి కొలువై ఉన్నాడని ఆయన చెప్పారు. ప్రజల సంక్షేమం, అభివృద్ది కోసం ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి తన సొంత డబ్బులను బాగావెచ్చిస్తున్నాడని ఆయన చెప్పారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన పధకాలు ఏమైనా ఉంటే చెప్పుకోవాలే తప్ప ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి పై తప్పుడు విమర్శలు చేస్తే పాలేరు నియోజకవర్గం ప్రజలు తగిన బుద్ది చెబుతారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, స్దానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబందు కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, రాయపూడి శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు, మోరం మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, కందరబోయిన భానుప్రసాదు, సామాల కోటేశ్వరరావు, వెంకయ్య, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్‌కు నిరుద్యోగ యువత బుద్ధి చెప్పాలి: రాయల

**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువకులను మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రానున్న రోజులలో నిరుద్యోగ యువత తగిన బుద్ది చెప్పాలని టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఉద్యోగాల పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నిరుద్యోగ యువతను మోసం చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు నిరుద్యోగ నిరసనదీక్ష చేపట్టారు. తొలుత నిరసనదీక్షను డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ టిఎస్పీఎస్సీ నియామకాలలో ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆయన



మండిపడ్డారు. టిఎస్పీఎస్సీ నిర్వాకం, నిర్లక్ష్యంకు సిఎం కేసిఆర్ భాద్యత వహించాలని ఆయన చెప్పారు. ఈ నిరసనదీక్షకు మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఐ సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, వివిద రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు నిరసనదీక్ష శిభిరాన్ని చేరుకుని సంఘీభావంను తెలిపారు. తర్వాత ఈ నిరసనదీక్షను ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొత్తా జనార్ధనరావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసారు. అనంతరం, పిఎస్సార్ సెంటర్ నందు ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై వారు ధర్నా, రాస్తారోకో చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ నాయకులు మహమ్మద్ జావిద్, పొంగులేటి ప్రసాదరెడ్డి, మొక్క శేఖర్‌గౌడ్, సౌజన్య, హుస్సేన్, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, బోయిన వేణు, పగిడికత్తుల సుదర్శన్, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# డబ్బుతో ఎల్లకాలం రాజకీయాలు చేయలేరు: పొంగులేటి



**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

రాజకీయాలలో డబ్బే ప్రధానం కాదని, డబ్బుతో ఎల్లకాలం రాజకీయాలు చేయలేరని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. అప్పనంగా వచ్చిన డబ్బుతో విర్రవీగాలని చూస్తే ప్రజలు తగిన బుద్ది చెబుతారని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు జరిగిన కాంగ్రేస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎన్ని డబ్బుల సంచులు తెచ్చావని పాలేరు ప్రజలు గత ఎన్నికలలో గెలిపించారో గుర్తు తెచ్చుకోవాలని స్దానిక ఎమ్మెల్యేను ఉద్దేశించి ఆయనఅన్నారు. బెదిరించి తీసుకు వెళ్ళిన కాంగ్రేస్ కార్యకర్తలు మళ్ళీ తిరిగి సొంత గూటికి వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన చెప్పారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ది చెబుతారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి, దయాకరరెడ్డి, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, మీసా ముత్తయ్య, ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక

**తిరుమలాయపాలెం,అక్టోబర్ 3, ప్రభాతవార్త :**



మండల ఫోటో గ్రాఫర్ల నూతన కమిటీ మొట్టమొదటిసారిగా ఓటింగ్ ద్వారా ఈ ప్రక్రియ నిర్వహించారు. అద్యక్షులుగా బానోత్ బాహుసింగ్, కార్యదర్శి దారమల్ల శంకర్, కోశాధికారి జావిద్‌పాషలు భారీ ఆదిక్యతతో గెలుపొందారు. ఈ ఎన్నికల అధికారులుగా జిల్లా కమిటీ సభ్యులు ఆర్కే బాబాయ్ హుస్సెన్, యాకోబ్ భాష, జిల్లా అధ్యక్షులు నాగరాజులు ఎన్నిక నిర్వహించారు. మండల వ్యాప్తంగా 65మంది ఫోటోగ్రాపర్లు ఉండగా 60ఓట్లు పోలయ్యాయి. బాహుసింగ్ మాట్లాడుతూ ఫోటో గ్రాపర్లు అభివృద్ధి కోసం వారి హక్కుల కోసం జిల్లా కమిటీ సహకారంతో ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె మోహిన్, రామనబోయిన నాగరాజు, సురేష్, సాయిరెడ్డి, చైతన్య, ఇస్లావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్

**తిరుమలాయపాలెం,అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారమే లక్ష్యంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ, రామ సహాయం, నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామ పంచాయితీలో ఇంటింటికి కాంగ్రెస్ మెనిఫెస్టో ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మరో 50రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే ప్రజలకు అన్ని విధాల మెనిపెస్టోలో పొందుపరిచిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మాయ మాటలు చెప్పి మభ్యపెడుతుందని రూ. లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు న్యాయం జరగాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యపడుతుందని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్దులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పొంగులేటి కుటుంబ సభ్యులు పొంగులేటి శ్రీలక్ష్మీ, రూపమ్మ, నీలమ్మ, పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, రామ సహాయం, నరేస్ రెడ్డి బెల్లం శ్రీనివాస్, ఉన్నం రాజశేఖర్, గుగులోత్ పాపానాయక్, బాజా సత్యనారాయణ, ఇస్లావత్ నరేష్‌నాయక్, జాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆశలన్నీ అడియాశలే

### ఎన్ని కుట్రలు చేసినా మొండిచేయే
### పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక
### తండాల సమగ్రాభివృద్ధి ధ్యేయం
### అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి పువ్వాడ అజయ్





**రఘునాథపాలెం అక్టోబర్ 03, ప్రభాతవార్త :**
రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలేనని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం రఘునాథపాలెం మండలం బావాజీ తండ గడ్డికుంట తండ, రాములు తండ, పరికలబోడు తండ, మల్లేపల్లి, జింకలతండ గ్రామాల్లో ఉపాధి హామీ, సుడా, యస్‌డియఫ్ పనులకు, హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన మొండిచేయి తప్పదని కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే గెలుపుకు దోహదపడతాయన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి తండాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధి కి పెద్ద పీట వేశామన్నారు. బావజీతండాలో సిమెంట్‌రోడ్లు, హైమాస్ట్‌లైట్లకు, 39.50లక్షలు, రాములుతండాలో రు.35,69లక్షలతో హైమాస్ట్‌లైట్లు 5సిసి రోడ్లకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం గతంలో ఎన్నడూ జరగలేదని మంత్రి వివరించారు. గడ్డికుంటతండ, మల్లేపల్లి గ్రామాల్లో రు.11,50లక్షలతో అభివృద్ధిపనులతో చేపట్టిన హైమాస్ట్ లైట్లు, పరికలబోడుతండాలో రు.31,50 లక్షలతో 7 అభివృద్ధి పనులు హైమాస్ట్‌లైట్లు, జింకలతండాలో రు.54,10లక్షలతో సిసిరోడ్లు డ్రైన్లు తదితర అభివృద్ధి పనులకు, హైమాస్ట్ లైట్లకు నిధులు వెచ్చించామనా మంత్రి సభాముఖంగా చదిని వినిపించారు. ఈ సందర్భంగా జింకలతండాలో నూతనపంచయితీ కార్యాలయాన్ని ప్రారంభించి, బావజీతండాలో పార్టీ పతకాన్ని ఎగరవేశారు. గ్రామాల్లో చీకట్లో ఉండకూడదనే ఉద్దేశంతో మండలం మొత్తం 40 హైమాస్ట్‌లైట్లను ఏర్పాటుచేశామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలకు మంజూరైన క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. తొలుత వైయస్ఆర్ నగర్ కాలనీలో నిర్మాణం పూర్తయిన డబల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. అక్కడే కొత్తగా ఏర్పాటు చేసిన ప్రాధమిక పాఠశాల భవనాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, డిఇవో ఏటుకూరి సోమశేఖరశర్మ, కమీషనర్ ఆదర్శ్‌సురభి, ఇఇ ఖమ్మంపాటి శ్యాంప్రసాద్, డిఇ గుర్రం చంద్రశేఖర్, గుత్తేదార్ నెక్కంటి వికాస్, సర్పంచ్‌లు దారావత్ పాండు, జీజా, బండి వెంకన్న, దారావత్ అరుణ, గుగులోత్ మోతీలాల్, ఎంపిపి గౌరి, జడ్‌పిటిసి ప్రియాంక, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డిసిసిబి ఛైర్మన్ నాగభూషయ్య, బిఆర్ఎస్ ప్రముఖ నాయకులు గుగులోత్ మోహన్, వాంకుడోత్ సురేష్, వీరునాయక్, అశోక్, డివిజన్ మహిళా ఉపాధ్యక్షురాలు ఎనగంటి లక్ష్మి, గుగులోత్ సుజాత, దారావత్ రామ, భూక్యా భాషా, ప్రమీల, గుత్తా రవి పాల్గొన్నారు.

## 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యంగా..

# ముందుకు పోవాలి

**- లక్ష్యాలు సాధిస్తే ఈ ఏడాది రూ.40 వేల కోట్ల టర్నోవర్, రూ.3500 కోట్ల లాభాలు**
**- తొలి అర్ధ సంవత్సరంలో బొగ్గు రవాణాలో 12 శాతం, ఉత్పత్తిలో 7 శాతం వృద్ధి**
**- ఓబీ తొలగింపులో 15 శాతం వృద్ధి**
**- అన్ని ఏరియాల జీఎంలకు సింగరేణి సీఎండీ శ్రీధర్ దిశా నిర్దేశం**




**కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:**
దేశ వ్యాప్తంగా బొగ్గుకు తీవ్రమైన డిమాండ్ ఏర్పడుతుంది. కనుక ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా మిగిలిన ఆరు నెలల కాలంలో రోజుకు కనీసం 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలని తద్వారా మార్చి నెల చివరికల్లా 720 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని దాటాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల కాలంలో వర్షాల వల్ల కొంత ఇబ్బంది కలిగినప్పటికీ, అన్ని రకాల అవరోధాలను అధిగమిస్తూ గత ఏడాదిపై బొగ్గు రవాణాలో 12 శాతం వృద్ధిని, బొగ్గు ఉత్పత్తిలో 7 శాతం వృద్ధిని, ఓవర్ బర్డెన్ తొలగింపులో దాదాపు 15 శాతం వృద్ధిని సాధించడంపై సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ తన హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా ఆరు నెలల కాలంలో ఎంతో కీలకమైందని, బొగ్గుకు తీవ్రమైన డిమాండ్ వస్తోందని, అన్ని ఏరియాలకు అవసరమైన యంత్రాలు అనుమతులు, ఓబీ కాంట్రాక్టులు ఇప్పటికే సమకూర్చడం జరిగిందని, ఇకపై వర్ష ప్రభావం కూడా ఉండే అవకాశం లేదని, కనుక రానున్న వారం రోజుల్లోగా ఓసీ క్వారీల్లో ఇంకా నిలిచి ఉన్న నీటిని బయటకు తోడి పోసి, బొగ్గు ఉత్పత్తిని, ఓవర్ బర్డెన్ తొలగింపును ఇచ్చిన లక్ష్యాల మేర విధిగా సాధించాలని, దీని కోసం ఏరియా స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ముందుకు పోవాలని ఆయన జీఎంలను ఆదేశించారు. అన్ని ఏరియాలు తమకు ఇచ్చిన లక్ష్యాలు సాధిస్తే ఈ ఏడాది నిర్దేశిత 720 లక్షల టన్నుల వరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసే అవకాశం ఉందన్నారు. తద్వారా రూ.40 వేల కోట్ల టర్నోవర్, సుమారు రూ.3500 కోట్ల రూపాయల లాభాలు సాధించే అవకాశం ఉందన్నారు. సింగరేణి ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే దఫా రూ.1750 కోట్ల వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించామని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా 32 శాతం లాభాల బోనస్ మొత్తం రూ.711 కోట్ల రూపాయలను కూడా దసరా పండుగకు ముందే విడుదల చేయనున్నామని ప్రకటించారు. ఆ తర్వాత దీపావళి బోనస్‌ను కూడా ఈ పండుగకు ముందే కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. కనుక కంపెనీపై విశ్వాసంతో, విధుల పట్ల అంకితభావంతో కార్మిక, అధికార శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని తద్వారా గత ఏడాది కన్నా మిన్నగా లాభాలు పొందే అవకాశం ఉందన్నారు.

**- తొలి అర్ధ సంవత్సరంలో లక్ష్యాలను దాటిన సింగరేణి**

ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నెల నుంచి సెప్టెంబర్ మాసాంతానికి గల ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణాలో నిర్దేశిత లక్ష్యాలను సాధించింది. ఈ అర్థ సంవత్సరానికి బొగ్గు రవాణా లక్షనయం 307 లక్షల టన్నులు కాగా సింగరేణి ల క్ష్యాన్ని దాటి 330 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపి 7 శాతం వీద్దిని నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలానికి సాధించిన బొగ్గు రవాణా (294 లక్షల టన్నులు)తో పోల్చి చూస్తే ఇది 12 శాతం అధికం. అలాగే ఈ ఏడాది తొలి అర్థ సంవత్సర బొగ్గు ఉత్పత్తి లక్షనయం 314 లక్షల టనునఉనలను సాధించి నూరు శాతం లక్ష్యసాధనతో నిలిచింది. గత ఏడాది ఇదే కాలానికి సాధించిన బొగ్గు ఉత్పత్తి (292 లక్షల టన్నులు)తో పోల్చి చూస్తే 7.15 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. కాగా ఓవర్ బర్డెన్ తొలగింపులో గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి సాధించిన 171.30 లక్షల క్యూబిక్ మీటర్ల కన్నా మిన్నగా ఈ ఏడాది తొలి అర్ధ సంవత్సరంలో 14.84 శాతం వృద్ధితో 196.72 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను సింగరేని సంస్థ సాధించింది. ఈ సమావేశంలో డైరెక్టర్లు బల రాం, సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివా స్, జి.వెంకటేశ్వర్‌రెడినడ, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేం ద్ర పాండే, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ జే.ఆల్వి న్, జీఎంలు ఎం.సురేష్, జక్కం రమేష్, మల్లెల సు బ్బారావు, దేవేందర్, మోహన్‌రెడ్డి, కార్పోరే ట్‌కు చెందిన వివిధ విభాగాల జీఎంలు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో దళితులందరికీ దళిత బంధు ఇస్తే ఎన్నికల్లో

# పోటీ నుండి తప్పుకుంటా

**- ఇవ్వలేకపోతే మీ ముక్కు నేలకు రాసి దళితులకు క్షమాపణ చెప్పాలి**
**- ఎమ్మెల్యే సండ్రకు సవాల్ విసిరిన డాక్టర్ మట్టా**

**కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త**
తెలంగాణలో ఎన్నికల నోటిఫికేషన్ నాటికి సత్తుపల్లి నియోజకవర్గంలో దళితులందరికీ దళిత బంధు ఇస్తే ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుం టానని, ఇవ్వలేకపోతే మీ ముక్కు నేలకు రాసి సత్తుపల్లి నియోజకవర్గ దళితులకు క్షమాపణ చెబుతారా అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సవాల్ విసిరారు. దళిత బంధు నగదు వారి వారి ఖాతాల్లో జమయ్యేలా చేయాలని, అర్హులు గల వారందరికి డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి వర్గాలకు లక్ష రూపాయలు అర్హులందరికి అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ ఆధ్వర్యంలో వందలాది మంది బాధితులో రోడ్డుపై బైఠాయించి, ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వ హించి, డిఈఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మీరు చేసే బూటకపు హామీ లను సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు మీ బీఆర్ఎస్ పార్టీని తరిమికొట్టే సమయం ఆసన్నమైందన్నారు. రాబోయేది కాంగ్రెస్ పాలనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సెక్రటరి వక్కలగట్ల సోమచంద్రశేఖర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, సీఐటియు నాయకులు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన వర్కర్లతో పాటు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

